ఈనాడు ప్రకాశం

శుక్రవారం 11 ఆగస్టు 2017 | 16 పేజీలు

నిధులు ఖర్చుచేయకుంటే మురిగిపోతాయ్ 8లో



ప్రమాదంలో బూడిదైన థియేటరు



సినిమా హాలు ముందు గుమికూడిన ప్రజలు

బుగ్గి

చీరాల నడిబొడ్డున నూతన హంగులతో ప్రారంభానికి సిద్ధమైన సురేష్ మహల్ థియేటరు గురువారం అగ్నికీలల్లో చిక్కుకుని క్షణాల్లో బుగ్గి అయింది. మూవీ మొఘల్ దగ్గబాటి రామానాయుడి కుటుంబానికి చెందిన ఈ థియేటరు శుక్రవారం ప్రారంభం కావాల్సి ఉండగా- ఇంతలోనే ఇలా జరగడం కలవరానికి గురి చేసింది. విషయం తెలుసుకున్న దగ్గుబాటి సురేష్ చీరాలకు చేరుకుని సంఘటనపై ఆరా తీశారు. - 3లో



ఘోరం

నూరేళ్లు తోడు నీడగా జీవితం సాగించాల్సిన దంపతులు- స్పర్ధలతో వేరయ్యారు. చివరకు బిడ్డల కోసం పోలీసుల కౌన్సెలింగ్‌తో ఒక్కటయ్యారు. అంతా సవ్యంగా సాగుతోందనుకుంటున్న దశలో ఏం జరిగిందో ఏమో.. భర్త కర్కశత్వానికి ఆ ఇల్లాలు బలైంది. అతడి గొడ్డలి దెబ్బకు రక్తపు మడుగులో విలవిలలాడుతూ తనువు చాలించింది. గురువారం కంభం పట్టణంలో చోటు చేసుకున్న ఈ దుర్ఘటన భయకంపితులను చేసింది.

11లో

విచారణ తీరు... విచారకరం...!

- నోటీసులిచ్చినా హాజరు కాని వైనం
- తెలిసినా తప్పులు దాచిపెట్టే యత్నం

భూములు ప్రభుత్వానివి... దశాబ్దాలుగా వాటిని అనుభవిస్తున్నది పేదలు... వాటిపై పెద్దలనే గద్దల కన్ను పడింది... ప్రజాప్రతినిధి సహకరించారు, అధికారులు తోడుగా నిలిచారు. ఉన్నతాధికారులు విచారణతో కాలయాపన చేస్తున్నారు... ఫలితంగా బడుగు జీవులకు భరోసా పోయింది, వందలాది ఎకరాల ప్రభుత్వ భూమి పరుల వశమవుతోంది. ఇదీ కనపర్తిలోని రొయ్యల చెరువుల మాటున జరుగుతున్న తంతు...! – ఒంగోలు

తహసీల్దారు తప్పుడు నివేదిక ఇచ్చారు. డివిజన్ స్థాయి అధికారి విచారణ పేరిట పిలిచినా అక్రమార్కులు రావడం లేదు. జిల్లా స్థాయి అధికారులు దీనిపై దృష్టి పెట్టడం లేదు. మొత్తంగా నాగులుప్పలపాడు మండలం కనపర్తిలోని 70 ఎకరాల ప్రభుత్వ భూమి విషయంలో అధికారుల వైఖరి పేదల బతుకులపై గుదిబండగా మారింది. గ్రామంలోని 70 ఎకరాల్లో అనుభవదారులను కాదని ఓ వ్యక్తి కన్నేశారు. తనకు మిగతా 11లో »

మాది ప్రజల ప్రభుత్వం

- జిల్లాలో రూ. వేల కోట్ల అభివృద్ధి
- దొనకొండలో త్వరలో మెగా పరిశ్రమలు
- 'ఈనాడు'తో అటవీశాఖ మంత్రి శిద్దా రాఘవరావు



ఒంగోలు

'మాది ప్రజా ప్రభుత్వం. నిధుల లోటు ఉన్నా.. ప్రజా సంక్షేమ పథకాలకు ఎలాంటి లోటు రాకుండా చూసుకుంటున్నాం. నిరంతరం ప్రజల బాగు కోసమే పాటుపడుతున్నాం. జిల్లాలో గడిచిన మూడేళ్లలో రూ.వేల కోట్ల అభివృద్ధి జరిగింది. దర్శిలో రూ.1500 కోట్లతో పనులు చేయడం చారిత్రక విషయం. ఇది కేవలం ఆరంభమే. రానున్న కాలంలో మరింతగా ప్రగతి చేసి చూపుతాం' అంటున్నారు రాష్ట్ర పర్యావరణ, అటవీశాఖ మంత్రి శిద్దా రాఘవరావు. గురువారం ఆయన 'ఈనాడు'తో ముఖాముఖిలో మాట్లాడారు. జిల్లాలోని పలు అంశాలతోపాటు రాజకీయాలపైనా తన అభిప్రాయాలను చెప్పుకొచ్చారు. ఏ ఏ అంశాలపై ఏమన్నారో ఆయన మాటల్లోనే...!

మిగతా IIవ పేజీలో

క్షణాల్లోనే బుగ్గి

- చీరాలలో సినిమా హాలు భస్మీపటలం
- సీట్లు కాలిపోయి .. షీట్లు కరిగిపోయి..
- బాపట్ల, పేట నుంచి రాని అగ్నిమాపక వాహనాలు

చీరాల, చీరాల పట్టణం, న్యూస్‌టుడే : భారీ హంగులు .. ఆర్భాటాలతో సిద్ధమవుతున్న వినోదాల నిలయం అగ్నికీలల్లో చిక్కుకుని క్షణాల్లోనే బుగ్గవడం స్థానికులను కలవరానికి గురిచేసింది. వాణిజ్య కేంద్రం చీరాల నడిబొడ్డున ఉన్న ప్రముఖ థియేటర్ సురేష్‌మహల్ గురువారం కాలిబూడిదై రూ.1.50 కోట్ల ఆస్తి నష్టం సంభవించింది. క్షీరపురిలో గతంలో ఎన్నడు లేనివిధంగా జరిగిన ఈప్రమాదం స్థానికంగా సంచలనంగా మారింది. దివంగత రామానాయుడు కుటుంబానికి చెందిన ఈ థియేటర్‌ను శుక్రవారం ఘనంగా ప్రారంభించేందుకు పనులు చేస్తుండగానే ఈ దుర్ఘటన చోటుచేసుకుంది.

ఆనవాళ్లు కోల్పోయి..

మంటలు వ్యాపించిన కొన్ని నిమిషాల వ్యవధిలోనే మొత్తం సినిమా హాలు భస్మీపటలమైంది. గంట ముందు సుందరంగా కనిపించిన థియేటర్ లోపలిభాగం మొత్తం బూడిదగా మారింది. సీట్లు పూర్తిగా కాలిపోయి ఇనుప ముక్కలుగా మారాయి. తెర భాగం కాలిపోయింది .. గోడలకు అందంగా ఉండటానికి అతికించిన షీట్లు కరిగిపోయాయి.. అందంగా అలంకరించిన ప్రొజెక్టర్ గది, బాల్కనీ ఆనవాళ్లు కోల్పోయాయి. పైకప్పు పూర్తిగా కాలిపోయి రేకులు సైతం పగిలిపోయాయి. మంటలంటుకుని పెద్దఎత్తున శబ్దాలు కూడా వచ్చాయని స్థానికులు చెబుతున్నారు.

సొల్యూషన్ వల్లే ..

ప్రమాదం తీవ్రత పెరగడానికి కారణం అందులో వాడిన గమ్ సొల్యూషనే కారణమని అంటున్నారు. దీన్ని థియేటర్‌లో పూసి దానిపై



సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ ప్రేమ్‌కాజల్

షీట్లను అందంగా అతికించారు. ఇది బుధవారం రాత్రికి పూర్తయింది. మిగిలిన పనులు చేస్తుండగానే ఈ భారీ ప్రమాదం చోటుచేసుకుంది.

బిక్కు బిక్కుమంటూ..

థియేటర్ నుంచి ఒక్కసారిగా పెద్ద ఎత్తున పొగలు వ్యాపించటంతో ప్రజలు తీవ్ర ఆందోళన చెందారు. ఈ విషయం దావానలంలా పట్టణం మొత్తం వ్యాపించటంతో వందలాది మంది సంఘటన స్థలానికి చేరుకున్నారు. వారిని అదుపు చేయడం పోలీసులకు తలకు మించిన భారమైంది. ప్రధాన రహదారి పక్కనే ఈ ప్రాంతం ఉండడంతో ట్రాఫిక్‌ను మళ్లించారు. సినిమా నడుస్తున్న సమయంలో ప్రమాదం జరిగితే నష్టం తీవ్రత ఊహించటమే కష్టంగా ఉండేదని అక్కడ ఉన్నవారు వ్యాఖ్యానించటం కనిపించింది.

అధికారుల పరిశీలన

సమాచారం అందుకున్న జిల్లా అగ్నిమాపక అధికారి సి.పెద్దిరెడ్డి చీరాల వచ్చారు. సంఘటన స్థలం వద్దకు చేరుకొని వివరాలు తెలుసుకున్నారు. డీఎస్పీ డాక్టర్ జి. ప్రేమ్‌కాజల్, సీఐ సూర్యనారాయణ, ఇతర సిబ్బంది థియేటర్ వద్దకు వచ్చి పరిస్థితిని సమీక్షించారు. తహసీల్దార్ శ్రీనివాసరావు థియేటర్ ప్రతినిధుల నుంచి వివరాలు నమోదు చేశారు.

తిరుపతి నుంచి వచ్చి ..


చీరాల పట్టణం, న్యూస్‌టుడే: సురేష్‌మహల్‌లో అగ్ని ప్రమాద విషయం తెలుసుకున్న వెంటనే తిరుపతిలో ఉన్న ప్రముఖ నిర్మాత దగ్గుబాటి సురేష్‌బాబు హుటాహుటిన చీరాలకు చేరుకున్నారు. థియేటర్‌ను పరిశీలించి ఘటన జరిగిన తీరును అక్కడి వారి నుంచి అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడ ఉన్న అభిమానులతో మాట్లాడారు. దసరాలోగా తిరిగి దీన్ని వసతులతో అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు.

స్పందన లేక

అగ్ని ప్రమాదం గురువారం ఉదయం 11 గంటల సమయంలో జరిగింది. వెంటనే మంటలు వ్యాపించడంతో కొన్ని నిమిషాలకే విలువైన సీట్లు, ఇతర సామగ్రి కాలిపోయింది. ఈలోగా అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగా శ్రమించారు. మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకురావటానికి రెండు గంటలకు పైగా పట్టింది. అగ్నికీలలేమీ బయటకు కన్పించపోయినా లోపల మాత్రం తీవ్రమైన వేడి వల్ల నష్టం ఎక్కువగానే ఉంది. చిలకలూరిపేటతోపాటు బాపట్లకు చెందిన అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చిన వారు రాలేకపోయారు.

దగ్గుబాటి అభిమానుల నిరాశ

దుగ్గుబాటి రామానాయుడు మనమడు రాణా హీరోగా నటించిన 'నేనే రాజు నేనే మంత్రి' ఈ ప్రాంతంలో రిలీజ్ కానుండడంతో అభిమానులు ఆశగా ఎదురుచూస్తున్నారు. కథానాయకుడిగా భారీ సినిమాలో నటిస్తుండడంతో వారంతా ఉత్కంఠగా ఉన్నారు. విడుదలకు ముందురోజు ఈ ప్రమాదం జరగడం వారిని కలిచివేసింది. అదీ సొంత థియేటర్ కావటంతో వారు తీవ్ర నిరాశకు గురయ్యారు.



అగ్నికీలలు వ్యాపించింది ఇక్కడి నుంచే



దెబ్బతిన్న బాల్కనీ



మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది


మహిళపై హత్యాయత్నం

- ❖ కత్తితో గొంతు, తలపై విచక్షణా రహితంగా దాడి
- ❖ రక్తపు మడుగులో వదలి తాళం వేసి దుండగుడు పరారీ

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: వివాహితపై పదునైన ఆయుధంతో విచక్షణా రహితంగా దాడి చేసి, ఆమెను రక్తపు మడుగులోనే వదిలి ఇంటికి తాళం వేసి ఉడాయించిన దుర్ఘటన ఒంగోలు కొత్తపట్నం బస్టాండ్ సెంటర్‌లో చోటు చేసుకుంది. గురువారం ఉదయం ఊరి నుంచి ఇంటికి వచ్చిన బాధితురాలి కుమారుడు రక్తపు మడుగులో ఉన్న తల్లిని గమనించి- స్థానికుల సాయంతో హుటా హుటిన రిమ్స్‌కు తరలించి చికిత్స చేయిస్తున్నాడు. బుధవారం రాత్రి జరిగిన ఈ ఘటన ఒంగోలు నగరంలో కలకలం సృష్టించింది. పోలీసుల కథనం ప్రకారం.. కొత్తపట్నం మండలం పాదర్తి గ్రామానికి చెందిన సర్వేపల్లి వెంకటేశ్వరమ్మ(40)కు సుమారు పాతికేళ్ల కిందట వివాహమైంది. సుమారు 15 ఏళ్లుగా ఆమె భర్తకు దూరంగా కుమారుడితో కలిసి జీవిస్తోంది. పదేళ్లుగా ఒంగోలు కొత్తపట్నం బస్టాండ్ కూడలిలో అల్పాహార దుకాణం నిర్వహిస్తూ అక్కడే అద్దె ఇంట్లో నివసిస్తోంది. తన కుమారుడికి మూడు నెలల కిందట వివాహం చేసింది. బుధవారం రాత్రి కుమారుడు కోడలితో కలిసి అత్తగారింటికి వెళ్లాడు. ఆ సమయంలోనే దాడి జరిగింది. వెంకటేశ్వరమ్మ ఒంటరిగా ఇంట్లో ఉన్న విషయం తెలుసుకున్న గుర్తు తెలియని వ్యక్తి ఎవరో దారుణానికి పాల్పడ్డాడు. పదునైన ఆయుధంతో గొంతు, తలపైన విచక్షణా రహితంగా దాడి చేశాడు. దాడిలో వెంకటేశ్వరమ్మ గొంతు వద్ద తీవ్ర గాయమైంది. తలపైనా ఐదారు పోట్లు పడ్డాయి. తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితిలో ఉన్న వెంకటేశ్వరమ్మ మృతి చెందిందని భావించాడో, ఏమో సదరు ఆగంతుకుడు ఇంటికి తాళం వేసి పరారయ్యాడు. గురువారం ఉదయం అత్తగారింటి నుంచి ఒంగోలు వచ్చిన వెంకటేశ్వరమ్మ కుమారుడు అనిల్ ఇంట్లో రక్తపు మడుగులో అపస్మారక స్థితిలో ఉన్న తల్లిని చూశాడు. చికిత్స నిమిత్తం రిమ్స్‌కు తరలించాడు. రెండో పట్టణ సీఐ పి.దేవప్రభాకర్ సిబ్బందితో అక్కడికి చేరుకున్నారు. వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్న బాధితురాలిని పరామర్శించి ఘటన పూర్వాపరాలు తెలుసుకునేందుకు యత్నించారు. షాక్‌లో ఉన్న బాధితురాలికి గొంతుపైనా బలమైన గాయం కావడంతో ఆమె నుంచి వివరాలు తెలుసుకోవడం ఇబ్బందిగా మారింది. తన తల్లి అల్లూరుకు చెందిన రామారావు అనే వ్యక్తితో సన్నిహితంగా ఉండేదనీ, ఆ క్రమంలోనే కొన్ని ఆర్థిక వివాదాలు ఉన్నాయని వెంకటేశ్వరమ్మ కుమారుడు అనిల్ తెలిపారు. ఆ నేపథ్యంలో వెంకటేశ్వరమ్మపై దాడి జరిగి ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు. అనిల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



బాధిరాలిని పరామర్శించి, వివరాలు తెలుసుకుంటున్న సీఐ దేవప్రభాకర్



ఎరువుల దుకాణంలో తనిఖీ చేస్తున్న అధికారులు

ఎరువుల దుకాణాలు తనిఖీ

- ● 68 టన్నుల అమ్మకాలు నిలిపివేత

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: యర్రగొండపాలెం పట్టణంలోని ఎరువుల దుకాణాలను అధికారులు గురువారం తనిఖీ చేశారు. తనిఖీ అధికారి ఎం.నాగార్జున ఆధ్వర్యంలో స్థానిక పుల్లలచెరువు బస్టాండ్ కూడలిలో పది దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రూ.11 లక్షల విలువ చేసే 68 టన్నుల ఎరువుల అమ్మకాలను నిలిపివేశారు. నాగార్జున మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రూ.1200 విలువల చేసే ఎరువులను రాయితీపై రూ.300కే ఇస్తోందన్నారు. రైతులు ఆధార్‌కార్డు ద్వారా పొందవచ్చని చెప్పారు. ఎరువులు దుర్వినియోగం కాకుండా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. ఏడీఏ సుదర్శనరాజు, దోర్నాల ఏవో వసంతరావు, వై.పాలెం ఏవో జవహర్‌నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

గిద్దలూరు

వసతి గృహాల మూసివేత తగదు

బేస్తవారపేట, న్యూస్‌టుడే : ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలను మూసివేయడం అన్యాయమని ఎస్ఎఫ్ఐ మండల నాయకుడు ఎస్.వెంకటేష్ అన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆ సంఘం ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు బంద్ నిర్వహించారు. పెరిగిన ధరల మేర మెస్ ఛార్జీలు పెంచాలన్నారు. జిల్లాకు కేటాయించిన యూనివర్సిటీని ఏర్పాటు చేయాలన్నారు. పెండింగ్ ఉపకారవేతనాలు అందజేయాలని కోరారు. కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందించాలన్నారు. ఎస్. వెంకటేష్, సాయి, ప్రవీణ్, నారాయణ, షాను తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఏబీసీడబ్ల్యూవో శ్యాంబాబు

దుప్పట్ల పంపిణీ

అనుములవీడు (రాచర్ల) న్యూస్‌టుడే : అనుములవీడు వెనుకబడిన తరగతుల వసతి గృహంలో గురువారం విద్యార్థులకు ఏబీసీడబ్ల్యూవో శ్యాంబాబు దుప్పట్లు పంపిణీ చేశారు. పిల్లలు క్రమశిక్షణతో మెలగాలని, చక్కగా చదువుకుని మంచి ఫలితాలు సాధించాలని తెలిపారు. గత ఏడాది 10వ తరగతి పరీక్షల్లో 9.7 జీపీఏ సాధించిన యడవల్లి శ్రీహరిబాబు కార్పొరేట్ కళాశాలలో సీటు సాధించాడని తెలిపారు. వసతి గృహంలోని 80 మంది విద్యార్థులకు దుప్పట్లు అందించారు. వసతి గృహ సంక్షేమాధికారి ఎస్. మురళి, సిబ్బంది పాల్గొన్నారు.

గుడిమెట్ట (రాచర్ల) : తట్టు, రుబెల్లా వ్యాక్సిన్ వేయించడం ద్వారా విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని వైద్య సిబ్బంది తెలిపారు. గురువారం గుడిమెట్ట ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలో టీకాలు వేశారు. ప్రధానోపాధ్యాయులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

పరిహారం చెల్లింపులో అర్హులకు అన్యాయం

బేస్తవారపేట, న్యూస్‌టుడే : పంట నష్టపరిహారంలో అర్హులైన రైతులకు అన్యాయం జరిగిందని ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో గురువారం వ్యవసాయ శాఖపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అధికారులు నిబంధనలు పాటించడం లేదన్నారు. దీంతో నష్టపోయినవారికి పరిహారం అందడంలేదన్నారు. పొరపాట్లు దొర్లకుండా జాగ్రత్తలు తీసుకుంటామని వ్యవసాయాధికారి కృష్ణవేణి తెలిపారు. జడ్పీటీసీ సభ్యుడు ఐజయ్య, ఎంపీడీవో రాజశేఖర్ రావు, ఈవోఆర్డీ అన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

చెరువు హద్దుల గుర్తింపు

కొమరోలు, న్యూస్‌టుడే : పడిదప్ప చెరువులో పదెకరాలు ఆక్రమణలకు గురైనట్లు గుర్తించినట్లు మండల సర్వేయర్ మండ్ల ఆంజనేయులు తెలిపారు. ఈ చెరువును వీఆర్వో శ్యాంరాజు, సిబ్బందితో కలిసి గురువారం సర్వేచేశారు. ఈ చెరువు గర్భం 175 ఎకరాలు కాగా వివిధ ప్రదేశాల్లో పదెకరాలు ఆక్రమణలకు గురైందని తేలిందన్నారు. ఈ సందర్భంగా చెరువు పూర్తి సరిహద్దులను గుర్తించామని తెలిపారు. ఆ మేర చిన్ననీటి పారుదల శాఖ అధికారులు జేసీబీ యంత్రంతో త్వరలో కందకాలు తీస్తారని సర్వేయర్ చెప్పారు.



కొమరోలు పడిదప్ప చెరువులో ఆక్రమణలను గుర్తిస్తున్న సర్వేయర్ ఆంజనేయులు

మాజీ ఎమ్మెల్యే నివాళి

ముండ్లపాడు (గిద్దలూరు పట్టణం), న్యూస్‌టుడే : గిద్దలూరు నగరపంచాయతీ వీఆర్వో అరిగెల వెంకటరామయ్య తల్లి చెంచమ్మ(60) మృతి చెందారు. వెంకటరామయ్య స్వగ్రామం బురుజుపల్లెకు గురువారం ఉదయం వెళ్లిన మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు. గిద్దలూరు తహసీల్దారు జి.విజయలక్ష్మి, జిల్లా వీఆర్వో సంఘం ప్రధాన కార్యదర్శి వై.పి.రంగయ్య, మండల వీఆర్వోలు మృతదేహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు.

వీధుల పాలైన వాననీరు

- చెరువుకు చేరని తీరు
- రూ. 60 వేల ఖర్చుకు వెనుకంజ



శివాజీ నగర్‌లో ఇళ్లను ముంచెత్తిన వాననీరు



శివాజీ నగర్ రహదారిలో...

కొమరోలు, న్యూస్‌టుడే :

కొమరోలులో గురువారం సాయంత్రం కొద్దిసేపు కుండపోతగా పడిన వాన పడిదప్ప చెరువుకు చేరలేదు. కేవలం రూ. 60 వేల ఖర్చుతో రెండు చప్టాలు నిర్మించడానికి వెనుకాడటంతో ఈ నీరంతా వీధులపాలైంది. శివాజీ నగర్ కాలనీని ముంచెత్తింది. ఈ నీరు చెరువుకు చేరితే భూగర్భజలమట్టం పెరిగి బోర్లలో నీరు వచ్చేది. పంచాయతీ ప్రజలకు ట్యాంకర్ల ద్వారా తాగునీరు ఇస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ కష్టాన్ని ఎలా గట్టెక్కించాలన్న యోచన లేకే ఇలా చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. కొమరోలు- పురుషోత్తంపల్లె మధ్య తారు రహదారిని కొన్నేళ్ల కిందట అభివృద్ధి చేసిన క్రమంలో చప్టాలు నిర్మించక వాన వచ్చిన ప్రతిసారీ శివాజీనగర్ కాలనీ ముంపునకు గురవుతోంది. నీరు వృథాగా పోతోంది. ఇది పడిదప్ప చెరువుకు చేరక తాగునీటి కష్టాలు యథాతథంగా మారుతున్నాయి. అధికారులు ఈ దుస్థితిపై దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ సమస్యపై 'న్యూస్‌టుడే' మండల పంచాయతీరాజ్ ఇంజినీరు నాగప్పను వివరణ కోరగా పంచాయతీ కార్యవర్గం ఆమోదం పొంది, పంచాయతీ నిధులతో చప్టాల పనులు చేపట్టాలని సర్పంచికి సూచించామని తెలిపారు.



తారు రహదారిపై పారుతున్న వర్షపు నీరు

సామాజిక ఆర్థిక స్థితిగతులపై సర్వే

కంచిపల్లె (గిద్దలూరు పట్టణం) : గిద్దలూరు మండలం కంచిపల్లె పంచాయతీలో గ్రామస్థుల ఆర్థిక స్థితిగతులపై గురువారం రీడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గిద్దలూరు సూర్యా విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు సర్వే చేపట్టారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలతో పాటు, వారి ఆర్థిక స్థితిగతులను తెలుసుకున్నారు. వివరాలు నమోదు చేశారు. రీడ్స్ స్వచ్ఛంద సేవాసంస్థ కార్యానిర్వాహణాధికారి వైజా సత్యభూపాల్‌రెడ్డి, సూర్యా విద్యానికేతన్ డైరెక్టర్ డి.జి.బ్రహ్మానందరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.



సర్వే చేపడుతున్న విద్యార్థులు

విచారణ జరపాలి

కంభం, న్యూస్‌టుడే : తనపై ఎంఆర్‌పీఎస్ నాయకులు జయరాజు ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ జరిపి వాస్తవాలను వెలికి తీయాలని కంభం సర్పంచ్ స్టార్‌బాషా తహసీల్దారు ఉషారాణికి వినతిని అందించారు. మాల, మాదిగల పట్ల ఒక వర్గానికి మాత్రమే పనులు చేస్తున్నట్లు రెండో వర్గం వారికి పనులు చేయకుండా గొడవలు సృష్టిస్తున్నానని ఇచ్చిన ఫిర్యాదుపై తక్షణం విచారణ చేయాలని కోరారు.

బాల్య వివాహాలపై తల్లిదండ్రులకు కౌన్సెలింగ్

కంభం, న్యూస్‌టుడే : ఎర్రబాలెం, చిన్నకంభం, పెద్దనల్లకాల్వ గ్రామాల్లో ఈ నెల 12, 23 తేదీల్లో జరగనున్న బాల్య వివాహాలను జిల్లా బాలల రక్షణ విభాగం అధికారి కె.శేఖర్ బాబు, ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు కృష్ణకుమారి అడ్డుకున్నారు. బాల్య వివాహాలు చేయరాదని తల్లిదండ్రులకు నచ్చజెప్పారు. గురువారం ఆయా గ్రామాలకు వెళ్లి చిన్నవయస్సులో బాలికలకు వివాహం చేయనున్న తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. 18 ఏళ్లు నిండిన తర్వాతనే వివాహం చేయాలని, ఒప్పంద పత్రాలను రాయించారు. చట్టాన్ని అతిక్రమించి వివాహాలు చేస్తే శిక్షలు తప్పవని పేర్కొన్నారు. బుధవారం రాచర్ల మండలం నెమలిగుండ్ల రంగనాయకస్వామి ఆలయంలో జరిగిన బాల్యవివాహంపై వారు ప్రత్యేక దృష్టి సారించారు. వివాహం అయిన వధువు స్వగ్రామమైన కంభంలో తల్లి శారదతో మాట్లాడారు. 15 ఏళ్ల వయస్సులో వివాహం చేయడం నేరమని, 18 ఏళ్లు నిండే వరకు బాలికను తమ సంరక్షణలో ఉంచాలని బాలల రక్షణ విభాగ అధికారి శేఖర్‌బాబు పేర్కొన్నారు. వధూవరులు తిరుమల దర్శనానికి వెళ్లారని, వచ్చిన వెంటనే తమ కుమార్తెను చైల్డ్‌లైన్‌కు అప్పగిస్తామని ఆమె వారికి హామీ ఇచ్చారు. దీంతో వారు అక్కడి నుంచి వెళ్లిపోయారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి

రాచర్ల, న్యూస్‌టుడే : రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే ఎం. అశోక్‌రెడ్డి అన్నారు. గురువారం ఉదయం రాచర్ల ఆదర్శ పాఠశాలలో ఆర్ఎంఎస్ఏ నిధులు రూ.128.81 లక్షలతో నిర్మించిన బాలికల వసతి గృహాన్ని ఆయన ప్రారంభించారు. ప్రభుత్వం విద్యాభివృద్ధికి రూ. నాలుగు వేల కోట్లు ఖర్చు చేస్తుందని అన్నారు. ఇక్కడ అర్హులైన ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను బోధిస్తారని అన్నారు. గతేడాది పదిలో 92 శాతం ఉత్తీర్ణత సాధించారని, ఈఏడాది నూరు శాతం సాధించాలని కోరారు. పాఠశాలలో గత ఏడాది 9వ తరగతి పూర్తి చేసుకున్న బాలికలకు ప్రభుత్వం బడికొస్తా పథకం కింద మంజూరు చేసిన 30 సైకిళ్లను పంపిణీ చేశారు. పాఠశాల ఆవరణలో మొక్కలు పెంచిన ఉపాధ్యాయులను అభినందించారు. పాఠశాల ముందు మెరకను చదును చేసేందుకు అంచనా వేయించాలని ఎంపీడీవో అరుణాదేవికి సూచించారు. ఎంపీపీ రెడ్డి లక్ష్మీదేవి, జడ్పీటీసీ సభ్యురాలు బి.నాగరత్నమ్మ, తహసీల్దారు ఎలిజబెత్ రాణి, ప్రిన్సిపల్ బి.వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షుడు నాయబ్‌రసూల్, ఎంపీటీసీ సభ్యుడు చిట్టెం పుల్లయ్య, అనుములపల్లి సర్పంచి కాశయ్య, మండల తెదేపా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జీవనేశ్వరరెడ్డి, పోలురాజు, స్పందన పాఠశాల కరస్పాండెంట్ పరమేశ్వరరెడ్డి, నాయకులు సూరా స్వామిరంగారెడ్డి, యోగానంద్, రామకృష్ణారెడ్డి, వెంగళరెడ్డి, దానియేలు మరి కొందరు నాయకులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సైకిల్ అందజేస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

ద్విచక్ర వాహనాల ఢీ

కంభం, న్యూస్‌టుడే : ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు కాగా ఒకరికి స్వల్పగాయాలయ్యాయి. ఈ సంఘటన కంభం- పోరుమామిళ్లపల్లి గ్రామాల మధ్యలో నక్కల తిప్ప సమీపాన గురువారం రాత్రి చోటు చేసుకుంది. రైల్వే ఉద్యోగులైన పఠాన్ సంషుద్దీన్, చైతన్యకుమార్‌లు కృష్ణాపురం రైల్వేస్టేషన్‌లో విధులు ముగించుకుని బయలు దేరారు. మార్గంమధ్యలో ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనం ఢీకొట్టింది. దీంతో సంషుద్దీన్ తలకు, కాలికి తీవ్రగాయాలయ్యాయి. అదే వాహనంపై ఉన్న చైతన్యకుమార్‌కు ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఎదురుగా వచ్చి ఢీకొట్టిన ఆశీర్వాదం, రవికుమార్‌లకు స్వల్పగాయాలయ్యాయి. ఈ సంఘటనలపై దర్యాప్తు చేస్తున్నట్లు కంభం పోలీసులు తెలిపారు.


గిద్దలూరు

తెరపై ఈనాడు

గిద్దలూరు పట్టణం: వెంకటేశ్వర- లై, నటరాజ్- జయ జానకి నాయక, కృష్ణ- నేనే రాజు నేనే మంత్రి, శ్రీనివాస- ఫిదా,.
బేస్తవారపేట: కళ్యాణి-జయ జానకి నాయక, ఊర్వశి-నేనే రాజు నేనే మంత్రి. **కంభం:** వెంకటేశ్వర: నేనే రాజు నేనే మంత్రి, స్టార్: లై, విక్టరీ: జయ జానకి నాయక.

పక్క దారి పట్టిన కాలువ పనులు

- నాణ్యతకు తిలోదకాలు
- క్యూరింగ్ నామమాత్రమే


కంకర తేలి కన్పిస్తున్న పక్క కాలువ కాంక్రీట్


కాంక్రీట్ పనులకు వినియోగిస్తున్న నాసిరకం ఇసుక

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : గిద్దలూరు నగర పంచాయతీలో ఇటీవల జరుగుతున్న పక్కకాలువల నిర్మాణంలో నాణ్యత లోపించింది. ఇంజినీరింగ్ అధికారుల పర్యవేక్షణ లేక నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. కాంక్రీట్ వేసే సమయంలో వైబ్రేటర్ వినియోగించక పోవడంతో కంకర తేలి ఖాళీలు ఏర్పడుతున్నాయి. కాంక్రీట్ నిర్మాణం పూర్తయిన తరువాత నీటితో క్యూరింగ్ సక్రమంగా చేయడం లేదని, ఇప్పటికైనా ఇంజినీరింగ్ అధికారులు చొరవ తీసుకొని పనుల నాణ్యతతో చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. 20 శాతానికి పైగా తక్కువకు పనులను దక్కించుకోవడంతో గుత్తేదారు పనుల్లో నాణ్యత పాటించడం లేదని ఆరోపిస్తున్నారు.

నాసిరకం ఇసుకతో...

గిద్దలూరు నగరపంచాయతీ కొంగళవీడు రహదారి, పాములపల్లె రహదారుల్లో పక్కకాలువలను నిర్మిస్తున్నారు. కొంగళవీడు రహదారిలో సుమారు 300 అడుగుల పక్కకాలువల నిర్మాణాన్ని రూ. 9.60 లక్షలతో చేపడుతున్నారు. పాములపల్లె రహదారిలో సుమారు 525 అడుగుల పక్కకాలువ పనులను రూ. 15 లక్షలతో చేపట్టారు. కొంగలవీడు రహదారిలో బెడ్ కాంక్రీట్ నిర్మాణం పూర్తిచేసి ప్రస్తుతం పక్కగట్ల పనులు చేస్తున్నారు. గుత్తేదారు తక్కువ ధరకు లభించే నాసిరకం ఇసుకను వాడుతున్నారు. కాంక్రీట్ వేసే సమయంలో వైబ్రేటర్ వినియోగించక మధ్యలో ఖాళీలు వచ్చి కంకర తేలి రాళ్లు బయటకు కనబడుతున్నాయి. పాములపల్లె రహదారిలో ప్రస్తుతం పక్క కాలువలకు బెడ్ కాంక్రీట్ వేస్తున్నారు. అక్కడ కూడా తక్కువ ధరకు లభించే దర్శి ప్రాంత నాసిరకం ఇసుకను వాడుతున్నారు. పనులు చేసే సమయంలో నగర పంచాయతీ ఇంజినీరింగ్ అధికారుల పర్యవేక్షణ పూర్తిగా కొరవడంతో గుత్తేదారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ తీసుకొని పనులు నాణ్యతతో చేపట్టేలా చూడాలని ఆ ప్రాంత వాసులు కోరుతున్నారు.


కొంగళవీడులో వైబ్రేటర్ వినియోగించకుండా వేస్తున్న కాంక్రీట్

పరిశీలించి చర్యలు తీసుకుంటాం

నేను రెండు రోజుల క్రితమే పదవీ బాధ్యతలు చేపట్టాను. పక్కకాలువల నిర్మాణ పనులను పరిశీలించి నాణ్యతతో చేపట్టేలా చర్యలు తీసుకుంటాం. నాణ్యమైన ఇసుకను వాడేలా, కాంక్రీట్ నిర్మాణ సమయంలో వైబ్రేటర్ వినియోగించేలా చూస్తాను. నిత్యం పనులను పర్యవేక్షిస్తాం. – సాంబిరెడ్డి, ఏఈ, నగర పంచాయతీ

వ్యక్తి మృతిపై కేసు నమోదు

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక ఎస్సీవీకే నిలయం (రీడింగ్ రూం) సమీపంలో గురువారం ఉదయం ఓ గుర్తు తెలియని మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలో పలు ప్రచార మాధ్యమాల ద్వారా విషయాన్ని ప్రసారం చేయించారు. అతను రాచర్ల మండలం అనంపల్లికి చెందిన బొట్టే విజయభాస్కర్ (27)గా గుర్తించారు. విషయం తెలుసుకున్న మృతుని తండ్రి యోహాను మార్కాపురం చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి తన కుమారునిదిగా గుర్తించారు. చిన్నతనం నుంచి మానసికంగా ఎదుగుదల లేదని, పిచ్చివాడిలా తిరుగుతుండేవాడని యోహాను తెలిపాడు. రెండు వారాల నుంచి కనిపించడం లేదని గురువారం టీవీలో ప్రకటన చూసి గుర్తించామన్నారు. కేసు నమోదు చేసుకుని పట్టణ ఎస్సై బి. శ్రీకాంత్ మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు.

మార్కెట్ ధరలు

టమోటా-45, పచ్చిమిర్చి-45, దొండకాయలు-25, బంగాళదుంపలు-30, బెండ-30, బీట్‌రూట్-50, కాకర-70, క్యాబేజి-30, వంకాయలు-35, అల్లం-70

రాజస్థాన్‌లో వివాహిత మృతి


విజయలక్ష్మి మృతదేహం

బేస్తవారపేట, న్యూస్‌టుడే : మండలంలోని ఖాజీపురానికి చెందిన ఆర్మీ జవాన్ పి. బ్రహ్మానందరెడ్డి భార్య విజయలక్ష్మి (23) రాజస్థాన్ రాష్ట్రంలో మృతి చెందారు. గ్రామస్థుల కథనం ప్రకారం... పి.వి. పురం గ్రామానికి వెంకటేశ్వరరెడ్డి, తిరుపతమ్మ కూతురు విజయలక్ష్మికి ఖాజీపురం వాసి పి. బ్రహ్మానందరెడ్డితో ఏడాదిన్నర కిందట వివాహమైంది. రెండు నెలల నుంచి భార్యభర్తలు, బ్రహ్మానందరెడ్డి తల్లిదండ్రులతో కలిసి రాజస్థాన్‌లో ఉంటున్నారు. బుధవారం రాత్రి 8 గంటల సమయంలో మృతురాలు తన తల్లితో ఫోన్‌లో మాట్లాడినట్లు తెలుస్తోంది. అనంతరం మరో గంట తర్వాత మృతి చెందినట్లు సమాచారం వచ్చిందని గ్రామస్థులు తెలిపారు. భర్త ఇంట్లో లేని సమయంలో ఉరి వేసుకొని మృతి చెందినట్లు సమాచారం చెప్పారని గ్రామస్థులు చెబుతున్నారు. విజయలక్ష్మి తల్లిదండ్రులు రాజస్థాన్ వెళ్లారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

తారక బ్రహ్మచారిది హత్యే!

- నిందితులను కఠినంగా శిక్షించాలి

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : గత శనివారం తాటిచెర్ల పంచాయతీ హసనాపురం గ్రామం వద్ద లభ్యమైన మృతదేహం యర్రగొండపాలెం మండలంలోని గంగుపల్లె గ్రామానికి చెందిన ఆరికట్ల తారక బ్రహ్మచారిదిగా గిద్దలూరు పోలీసులు గుర్తించారు. దీంతో గంగుపల్లె గ్రామానికి చెందిన తారక బ్రహ్మచారి తండ్రి చిన్న వెంకటేశ్వర్లుతో పాటు గ్రామానికి చెందిన 50 మంది గురువారం గిద్దలూరు పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు. స్థానిక సీఐ వి. శ్రీరామ్‌ను కలిశారు. ఆయనను హత్యచేసిన నిందితులకు కఠినంగా శిక్షపడేలా చూడాలని కోరారు. గ్రామంలో అందరితో కలివిడిగా ఉండేవాడని అలాంటి యువకుడు ఇలా హత్యకు గురికావడం తమను కలచివేసిందని తెలిపారు. ఇప్పటికే బ్రహ్మచారి భార్య, మరో పోస్టల్ ఉద్యోగిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామని తెలిపారు. పూర్తి ఆధారాలు సేకరించి కఠిన శిక్షలు పడేలా చూస్తామని సీఐ వారికి హామీ ఇచ్చారు.

గొలుసు దుకాణాలపై ప్రత్యేక దృష్టి

కంభం, న్యూస్‌టుడే : మండలంలోని అన్ని గ్రామాల్లో గొలుసు దుకాణాలు నిర్వహించేవారిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎక్సైజ్ ఎస్సై శ్రీమహేష్ తెలిపారు. గురువారం ఎంపీపీ కొత్తపల్లి జ్యోతి కార్యాలయంలో డీటీ జితేంద్ర, ఎంపీడీవో నిర్మలాజ్యోతి పలువురు ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాలలో అనుమతి లేకుండా మద్యం విక్రయించే వారి వివరాలను తమదృష్టికి తీసుకురావాలని సూచించారు.

బంద్ ప్రశాంతం

కంభం, న్యూస్‌టుడే : ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. ప్రయవేటు పాఠశాలలో ముందస్తుగానే గురువారం సెలవు ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు ఎస్ఎఫ్ఐ విద్యార్థులు వెళ్లి పాఠశాలలు మూయించారు. ఎస్ఎఫ్ఐ నాయకులు వెంకట్, కరీం, పెద్దిరాజు, సిద్దు, కాదర్‌వలి తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు టీకాలు

కంభం, న్యూస్‌టుడే : విద్యార్థులకు స్థానిక అర్బన్ కాలనీలోని ఉర్దూపాఠశాలలో, సూరేపల్లి ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రంలోని విద్యార్థులకు రుబెల్లా వ్యాక్సిన్ వేశారు. వైద్యసిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

గిద్దలూరు: విష్ణునారాయణ గ్యాస్ ఏజెన్సీలో ఆగస్టు 10న నమోదు చేసుకున్న వినియోగదారులకు సిలిండర్లు సరఫరా చేస్తారు.
◗ శ్రీరామ భారత్ గ్యాస్ ఏజెన్సీలో ఆగస్టు 10న నమోదు చేసుకున్న వినియోగదారులకు సిలిండర్లు సరఫరా చేస్తారు. **బేస్తవారపేట:** అనితా ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో ఈనెల 7 వరకు నమోదు చేసుకున్న వారికి శుక్రవారం సిలిండర్లు పంపిణీ చేయనున్నట్లు నిర్వాహకురాలు దేవదానమ్మ తెలిపారు.
అర్ధవీడు: జగదీష్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 9 వరకూ నమోదు చేసుకున్న వారికి సిలిండర్లు సరఫరా చేస్తామని నిర్వాహకుడు రఘురామ్‌రెడ్డి తెలిపారు.
కంభం: స్థానిక రంగా ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ పరిధిలో ఈ నెల పదో తేదీ వరకు నమోదు చేసుకున్న వినియోగదారులకు సిలిండర్లు సరఫరా చేయనున్నట్లు నిర్వాహకురాలు కనకదుర్గాదేవి తెలిపారు.

చిత్తడి దారుల్లో.. నడిచేదెలా..


నాగులవరం పోలేరమ్మ గుడి వద్ద ఇలా..

రంగాపురం (అర్ధవీడు), న్యూస్‌టుడే : ఇటీవల వానలకు మండల గ్రామాల్లో వీధి దారులు జలమయం అయ్యాయి. మురుగు కాలువలు లేక మట్టిదారుల్లో వర్షపు నీరు నిలిచి బురద నిలిచింది. ఈ దారుల్లో బాటసారులు నడవటానికి ఇబ్బంది పడుతున్నారు. రంగాపురం గ్రామంలోని రెండు కాలనీల్లో వీధి రహదారులు బురదమయంగా మారాయి. ఈ గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం జరగక చిన్నపాటి వర్షాలకు వీధి దారులు బురదనీటితో నిండాయి. దీంతో నడవటానికి స్థానికులు అవస్థ పడుతున్నారు. గ్రామంలోని మసీదు వీధి, బీసీ కాలనీలోని ప్రధాన రహదారులు చిత్తడిగా మారాయి. నాగులరవం పోలేరమ్మ గుడి వీధి, రంగస్వామి దేవాలయం వీధుల్లో రోడ్ల నిర్మాణం ఎత్తులో ఉండటంతో నీరు నిలిచిపోంది. అర్ధవీడు విశ్వభారతి పాఠశాల, కాకర్ల ఎస్సీ కాలనీకి వెళ్లే దారిలో బురద పెరిగింది. బొల్లుపల్లి, అచ్చంపేట రహదారుల్లో చెత్తాచెదారం ఉండటంతో మురుగు నిలిచింది. దీంతో స్థానికులు ఇటుగా రాకపోకలు సాగించలేకపోతున్నారు. సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ సమస్యపై ఎంపీడీవో కార్తీక్‌ను వివరణ కోరగా సబ్ ప్లాన్ నిధులతో పాటు పంచాయతీకి ప్రత్యేక నిధులు మంజూరయ్యాయని, త్వరలో గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణాలు చేపడతామని అన్నారు.


రంగాపురం బీసీ కాలనీలో వీధి దారి దుస్థితి



దేవరపల్లి ఎస్సీ కాలనీలో అంతర్గత రహదారులు పరిశీలిస్తున్న ఎస్ఈ చంద్రశేఖరయ్య

అభివృద్ధి పనులు వేగవంతం : ఎస్ఈ

పర్చూరు, న్యూస్‌టుడే: అభివృద్ధి పనులలో లక్ష్యాలను అధిగమించేందుకు కలెక్టర్ వి.వినయ్‌చంద్ ఆదేశాల మేరకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు పంచాయతీరాజ్ ఎస్ఈ వి.చంద్రశేఖరయ్య తెలిపారు. ఇందులో భాగంగానే క్షేత్రస్థాయిలో పనులు పరిశీలించి వేగవంతం చేసేందుకు అవసరమైన సూచనలు చేస్తున్నట్లు చెప్పారు. పర్చూరు సబ్‌డివిజన్‌లో పనులు పరిశీలించేందుకు గురువారం వచ్చిన ఎస్ఈ స్థానిక పంచాయతీరాజ్ అతిథి గృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో జనవరి నాటికి 462 కి.మి.మేర సిమెంటు రహదారులు నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యం నిర్దేశించగా, నెలకు 100 కి.మి.చొప్పున 600 కి.మి.పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించినట్లు చంద్రశేఖరయ్య చెప్పారు. అదే విధంగా 315 అంగన్‌వాడీ కేంద్రాలు పూర్తిచేయాలని ప్రభుత్వం నిర్దేశించగా డీఎంసీ పథకం కింద మంజూరయిన మరో 144 కేంద్రాలు కూడా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించినట్లు చెప్పారు. వీటిలో 44 కేంద్రాలను ఆదర్శంగా నిర్మించేందుకు రూ.9 లక్షలు చొప్పున నిధులు కేటాయించినట్లు ఎస్ఈ తెలిపారు. జిల్లాలో 75 పంచాయతీ భవనాల నిర్మాణాలను పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

దేవరపల్లిలో రహదారుల అభివృద్ధికి చర్యలు

పర్చూరు మండలంలోని దేవరపల్లి ఎస్సీ కాలనీలో అంతర్గత రహదారుల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నట్లు ఎస్ఈ చంద్రశేఖరయ్య తెలిపారు. దళితవాడలో రహదారుల అభివృద్ధికి సంబంధించి అంచనాలు తయారుచేసి పంపాలని ప్రభుత్వం ఆదేశించినట్లు వెల్లడించారు. ఇందులో భాగంగానే దేవరపల్లి ఎస్సీ కాలనీని సందర్శించి అంచనాలు తయారుచేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. శుక్రవారం డీఈఈ జి.అశోక్, మండల ఏఈఈ శ్రీనివాసరావుతో కలిసి దేవరపల్లి ఎస్సీ కాలనీలో ఎస్ఈ చంద్రశేఖరయ్య పర్యటించారు. స్థానికులతో మాట్లాడి రహదారులు అభివృద్ధికి సంబంధించిన అంచనాలను వెంటనే తయారుచేసి పంపాలని డీఈఈ, ఏఈఈలను ఆదేశించారు.

హౌస్ కమిటీ ఆదేశాలకనుగుణంగా నివేదికలు

• ‘ఈనాడు’ కథనానికి స్పందించిన ఆర్డీవో



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఆర్డీవో మల్లికార్జున

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: కందుకూరు పట్టణంలో ప్రభుత్వ భూముల దురాక్రమణ, అనాధీకృత నిర్మాణాల క్రమబద్ధీకరణపై గతంలో ప్రభుత్వానికి నివేదించిన వివరాలు స్థానిక కార్యాలయానికి తెప్పించుకుని, వాటిని క్షుణ్నంగా పరిశీలించి హౌస్ కమిటీ జారీచేసిన సూచనల మేరకు పూర్తిస్థాయి నివేదికలు సిద్ధం చేయాలని ఆర్డీవో, మున్సిపాలిటీ ప్రత్యేకాధికారి జి.మల్లికార్జున సూచించారు. కందుకూరు పట్టణంలో 1500 ఎకరాలు కనుమరగయ్యాయని, వాటి వివరాలు తెలపాలని కోరినా మున్సిపల్, రెవెన్యూ అధికారులు స్పందించలేదు. ఈ విషయాన్ని తెలుపుతూ ‘ఆ ప్రశ్నకు బదులేదీ..’ అనే శీర్షికన ‘ఈనాడు’లో కథనం ప్రచురితమైంది. దీనికి ఆర్డీవో జి.మల్లికార్జున స్పందించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో గురువారం సమావేశం నిర్వహించారు. గతంలో మున్సిపాలిటీ అంశాలకు సంబంధించి హౌస్ కమిటీకి పంపిన సమాచారం ఒంగోలు కలెక్టరేట్‌లోని ఈ- విభాగంలో ఉంటుందని, వెంటనే ఆ సమాచారాన్ని తెప్పించుకుని హౌస్ కమిటీ ఆదేశాలకు అనుగుణంగా నివేదికలు సిద్ధం చేయాలన్నారు. అనంతరం ఇంజినీరింగ్ విభాగంలో చేపట్టిన అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. టెండర్లు దక్కించుకుని పనులు మొదలుపెట్టని గుత్తేదారులకు నోటీసులు జారీ చేయాలని సూచించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకంపై ఆరా తీశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సీహెచ్.శ్రీనివాసన్, డీఈ ప్రసాద్, ఏఈ పద్మజ, టీపీవో రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

వాయుసేనలో ఎయిర్‌మెన్, కమాండర్ ఉద్యోగ నియామకాలు

విజయవాడ సబ్‌కలెక్టరేట్ : భారత వాయుసేనలో ఎయిర్‌మెన్, కమాండర్ ఉద్యోగాల నియామకానికి సెప్టెంబరు 8 నుంచి 13 వరకూ విజయవాడలో నిర్వహించే రిక్రూట్‌మెంటు ర్యాలీకి (ఎంపికల కార్యక్రమానికి) అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టరు బి.లక్ష్మీకాంతం సంబంధిత అధికారులను ఆదేశించారు. వీటి ఏర్పాట్ల విషయమై విజయవాడ నగరంలోని తమ విడిది కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో కలెక్టరు మాట్లాడారు. విశాఖపట్నం, విజయనగరం, నెల్లూరు జిల్లాలతో పాటు కేంద్ర పాలిత ప్రాంతం యానం ప్రాంతాల వారికి సెప్టెంబరు 9వ తేదీన ఎంపికలు ఉంటాయన్నారు. కృష్ణా, ఉభయ గోదావరి, గుంటూరు జిల్లాలకు సెప్టెంబరు 11న ఎంపికలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో దేహదారుఢ్య పరీక్షలు, దండమూడి రాజగోపాలరావు ఇండోర్ స్టేడియంలో రాత పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ఈక్రమంలో ఎంపికలకు సంబంధించి ఏర్పాట్లు చేయాలని సూచించారు.

నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడిన వ్యక్తి ‘బత్తిన’

• వివిధ రాజకీయ పార్టీల నాయకుల ఘన నివాళి



ప్రసంగిస్తున్న భాజపా జాతీయ మహిళా మోర్చా నాయకురాలు దగ్గుబాటి పురంధేశ్వరి

ఒంగోలు సాంస్కృతిక విభాగం, న్యూస్‌టుడే: ఉప రాష్ట్రపతిగా తాను ప్రమాణం చేసే సమయంలో తన చిరకాల మిత్రుడు బత్తిన లేకపోవడం తనను ఎంతో బాధిస్తోందని ముప్పవరపు వెంకయ్యనాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. బత్తిన సంస్మరణ సభను పురస్కరించుకుని వెంకయ్యనాయుడు సెల్‌ఫోన్ ద్వారా తన సందేశాన్ని పంపారు. భాజపా సీనియర్ నాయకుడు, దివంగత బత్తిన నరసింహారావు సంస్మరణ సభ ఆయన కుటుంబ సభ్యులు, సన్నిహితులు, భాజపా శ్రేణుల ఆధ్వర్యంలో గురువారం జరిగింది. అంజయ్య రోడ్డులోని ఆరామ క్షేత్రంలో నిర్వహించిన సభకు వివిధ పార్టీల ప్రతినిధులు హాజరై ఆయనతో తమకున్న అనుబంధాన్ని, ప్రజా సేవలో ఆయన చూపిన ఉత్సాహాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమాలకు జిల్లా భాజపా అధ్యక్షుడు పులి వెంకటకృష్ణారెడ్డి సభాధ్యక్షత వహించగా- సీనియర్ నాయకుడు సి.వి. రామకృష్ణారావు సంధానకర్తగా వ్యవహరించారు. ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించనున్న వెంకయ్యనాయుడు పంపిన సెల్ ఫోన్ సందేశాన్ని సభాముఖంగా చదివి వినిపించారు. బత్తిన ఆర్‌ఎస్‌ఎస్ కార్యకలాపాల్లో ఎంతో చురుగ్గా పాల్గొనడంతోపాటు పార్టీ ఆదేశాలను క్రమశిక్షణతో పాటించేవారని వెంకయ్యనాయుడు తన సందేశంలో పేర్కొన్నారు. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కంభంపాటి హరిబాబు సందేశాన్ని సైతం నిర్వాహకులు సభలో వెల్లడించారు. భాజపా జాతీయ మహిళా మోర్చా నాయకురాలు దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ రాజకీయాల్లోకి రాక పూర్వం నుంచే బత్తిన కుటుంబంతో తనకు అనుబంధం ఉందన్నారు. ఆయన తనను సొంత బిడ్డలా.. ఎప్పుడూ అమ్మాయీ బాగున్నావా అంటూ చిరునవ్వుతో ఆప్యాయంగా పలకరించేవారని గుర్తు చేసుకున్నారు. జిల్లాలో భాజపా ఎదుగుదలలో కీలక పాత్ర పోషించారన్నారు. తన తండ్రి ఎన్టీఆర్ బత్తినను తెలుగుదేశంలోకి ఆహ్వానించినా.. తాను నమ్మిన మార్గంలోనే పయనించి విలువలకు ప్రతీకగా నిలిచారని కొనియాడారు. జిల్లా పరిషత్తు ఛైర్మన్ ఈదర హరిబాబు మాట్లాడుతూ బత్తిన ఎంత పని ఒత్తిడిలో ఉన్నా.. ప్రజాసేవకు మాత్రం ఎప్పుడూ ముందుండేవారన్నారు. ఎంపీ వై.వి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ 40 ఏళ్ల పాటు రాజకీయాల్లో ఉన్నా, ఎలాంటి పదవులు ఆశించకుండా నమ్మిన సిద్ధాంతమే ఊపిరిగా బతికిన వ్యక్తి బత్తిన అని కొనియాడారు. ఎమ్మెల్సీ కరణం బలరామకృష్ణమూర్తి మాట్లాడుతూ పట్టుదల, కృషి బత్తిన వ్యక్తిత్వంలోని విశిష్ట లక్షణాలని కొనియాడారు. అలాంటి వ్యక్తిని కోల్పోవడం సమాజానికి తీరని లోటని అన్నారు. తెదేపా అధికార ప్రతినిధి లంకా దినకర్ మాట్లాడుతూ వ్యాపారవేత్తగా, రాజకీయవేత్తగా, విద్యా సంస్థల వ్యవస్థాపకునిగా మచ్చలేని జీవితాన్ని సాగించిన మహనీయుడు నరసింహారావు అని కొనియాడారు. సీపీఐ సీనియర్ నాయకుడు నల్లూరి వెంకటేశ్వర్లు(అన్న) తన ప్రసంగంలో నిస్వార్థ రాజకీయాలకు ప్రతీక బత్తిన అన్నారు. భాజపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రవీందర్‌రాజు, ప్రధాన కార్యదర్శులు సన్నపరెడ్డి సురేష్‌రెడ్డి, జమ్ముల శ్యాంకిషోర్, రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షుడు దారా సాంబయ్య, భాజపా బీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గోలి మధుసూదనరావు, ఏపీ వైద్య ఆరోగ్య మౌలిక వసతుల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఆర్.లక్ష్మీపతి, రాష్ట్ర భాజపా కార్యదర్శి కోయి కోటేశ్వరరావు, జిల్లా ఇన్‌ఛార్జి కందుకూరి సత్యనారాయణ, తెలంగాణ రాష్ట్ర హోటళ్ల సంఘం అధ్యక్షుడు సద్ది వెంకటరెడ్డి, ఆంధ్రా హోటళ్ల సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి ఎం.వెంకయ్య, కోశాధికారి కొల్లా శ్రీనివాసరావు, జిల్లా హోటళ్ల సంఘం కార్యదర్శి లింగా అంజిరెడ్డి, కోశాధికారి బొమ్మిశెట్టి రాజా, ఆంధ్రకేసరి విద్యాసంస్థల సిబ్బంది, ప్రధానాచార్యులు, సీపీఎం జిల్లా కార్యదర్శి కొండారెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి అరుణ, ఆర్‌ఎస్‌ఎస్, వీహెచ్‌పీ ప్రతినిధులు యుగంధర్, మండువ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు / • ఉపాధి హామీ పథకం సంయుక్త కమిషనర్



ఉపాధి హామీ పథకం అధికారులు, సిబ్బందితో సమీక్షిస్తున్న సంయుక్త కమిషనర్ బాలసుబ్రహ్మణ్యం

అద్దంకి, న్యూస్‌టుడే: పేదల వలసలను నివారించేందుకు ఏర్పాటు చేసిన ఉపాధి హామీ పథకంలో నిబంధనలు ఎవరు అతిక్రమించినా చర్యలు చేప ట్టేందుకు వెనుకాడమని ఆ శాఖ సంయుక్త కమిషనర్ బాల సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం స్థానిక అధి కారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నిధుల రాబడి, వ్యయం వివరాలు దస్త్రాల్లో కచ్చితంగా చూపించాలన్నారు. నిధుల రాక తెలియజేయకుండా ఖర్చు మాత్రమే చూపించడాన్ని ఆయన ప్రశ్నించారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ పథకం కూలీలకు గత ఐదు వారాలుగా కూలీ డబ్బులు అందని విషయం వాస్తవమేనని తెలిపారు. దీని కోసం కమిషనర్ స్థాయి అధికారి ఢిల్లీ నుంచి తమ ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా 13వేలఎకరాల్లో పండ్లతోటలు పెంచాలని నిర్ణయించామన్నారు. రహదారుల వెంబడి పది వేల కిటోమీటర్ల మేర మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. వాటర్‌షెడ్ ఆధ్వర్యంలో పనులు చేపడితే.. మళ్లీ ఉపాధి హామీ పథకం కింద చూపడం చట్ట వ్యతిరేకమన్నారు. ఇలాంటి సంఘటనలు ఎక్కడైనా జరిగినట్లు తెలిస్తే వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో వాటర్‌షెడ్ పథకం కింద అద్దంకి, దర్శి, మార్కాపురం, యర్రగొండపాలెం, చీరాల, గిద్దలూరు నియోజకవర్గాలు ఉన్నాయన్నారు. వెలుగు పరిధిలో కొండపి, కందుకూరు, సంతనూతలపాడు, ఒంగోలు, పర్చూరు నియోజకవర్గాలు ఉన్నాయని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డీఎల్పీవో సుమతికళ, ఎంపీడీవో హేమాద్రినాయుడు, ఉపాధి హామీ పథకం ఏపీడీ ఆర్.భవానీ, ఏపీవో ఐఎస్‌ఎన్.కోటేశ్వరి, సీసీలు, సాంకేతిక సహాయకులు పాల్గొన్నారు.

నీరు- ప్రగతి పనుల వేగవంతానికి ఆదేశం / • కలెక్టర్ వి.వినయ్‌చంద్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వినయ్‌చంద్

ఒంగోలు అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో నీరు- ప్రగతి పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ వినయ్‌చంద్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఈ ఆర్థిక సంవత్సరంలో నీరు- ప్రగతి కార్యక్రమం కింద రూ.207 కోట్ల వ్యయంతో 2,754 పనులు మంజూరు చేశామని, అందులో ఇప్పటి వరకూ 589 పనులు పూర్తి కాగా, 797 పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. ఇప్పటి వరకూ రూ. 91 కోట్ల విలువైన పనులు జరిగినట్లు వివరించారు. గత ఏడాది మిగిలిన 1297 పనులకు 817 పూర్తయ్యాయన్నారు. మరో 192 పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. 288 పనులు ఇంకా మొదలు కాలేదన్నారు. పురోగతిలో ఉన్న పనులు ఈ నెలాఖరులోగా పూర్తికావాలని ఆదేశించారు. ఈ నెలాఖరు తర్వాత మొదలుకాని పనులు ఉండేందుకు వీలు లేదన్నారు. మంజూరు కావాల్సిన పనులకు ఈ నెల 25వతేదీ నాటికి ప్రతిపాదనలు అందజేసి ఉత్తర్వులు పొందాలని ఆదేశించారు. సెప్టెంబరు నాటికి అన్ని పనులు పూర్తి కావాలని, పంట కుంటలపై ప్రధానంగా దృష్టిసారించాలని సూచించారు.

చెరువుల్లో పూడిక తీత- ముళ్ల పొదల తొలగింపు పనులు మొదలు కాలేదని... వాటిని త్వరగా చేపట్టాలన్నారు. చెరువుల స్థితి గతులపై జేసీ, ఆర్డీవోలతో ప్రత్యేకంగా సమావేశాన్ని నిర్వహించి చెరువుల వారీగా సమస్యలు పరిష్కరించాలన్నారు. మొదటి దశలోని పనులకు కావాల్సిన రూ.26 కోట్లకు వివరాలను సిద్ధం చేయాలన్నారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి లోకేశ్ సెప్టెంబరులో జిల్లా పర్యటనకు వస్తున్నారని, ఆలోగా పనుల్లో పురోగతి చూపించాలన్నారు. సమావేశంలో జలవనరులశాఖ ఎస్ఈ వెంకటరమణ, డ్వామా పీడీ పోలప్ప, ఈఈలు రాజన్ననాయుడు, విక్టర్‌బాబు, శ్రీనివాసరావు, రత్నయ్య, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

పండ్ల తోటల పెంపకం దిశగా రైతులను ప్రోత్సహిద్దాం

ఒంగోలు గ్రామీణం : జిల్లాలో వర్షాభావ పరిస్థితులు, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని పండ్ల తోటల పెంపకం వైపు రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్ వినయ్‌చంద్ అధికారులకు సూచించారు. పాత జడ్పీ కార్యాలయం సమావేశ మందిరంలో గురువారం ఉద్యానశాఖ కింద పండ్ల మొక్కల పెంపకంపై ఏపీఎంఐపీ, ఉద్యానశాఖ అధికారులు, డ్వామా ఏపీవో, వెలుగు ఏపీఎంలకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది జిల్లాలో 16వేల ఎకరాల్లో పండ్ల మొక్కలు పెంపకం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. వర్షాలు పడుతున్న నేపథ్యంలో ఈ నెలాఖరు కల్లా పది వేల ఎకరాల్లో, మిగిలిన విస్తీర్ణం వచ్చే నెల 15వతేదీకల్లా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్టీఆర్ జలసిరి బోర్లుకు సంబంధించి జీఎస్టీ సమస్య పరిష్కారమైందని, సౌర వ్యవస్థ ఏర్పాటు చేస్తామన్నారు. సూక్ష్మ సేద్యం కింద 40వేల ఎకరాలను సాగులోకి తీసుకురావచ్చన్నారు. రహదారికి ఇరువైపులా గ్రామానికి కి.మీ చొప్పున జిల్లాలో 1000 కి.మీ మేర మొక్కలు నాటాలని ప్రభుత్వం లక్ష్యంగా ఇవ్వగా, అందులో 948 కి.మీ.కు మంజూరు ఉత్తర్వులు ఇచ్చినట్లు వెల్లడించారు. సమావేశంలో డ్వామా పీడీ పోలప్ప, డీఆర్‌డీఏ పీడీ మురళి, ఏపీఎంఐపీ పీడీ రవీంద్రబాబు, ఉద్యానశాఖ ఏడీ హరిప్రసాద్, జెన్నమ్మ పాల్గొన్నారు.

12న జిల్లా జట్ల ఎంపిక, అథ్లెటిక్స్ మీట్

ఒంగోలు క్రీడావిభాగం, న్యూస్‌టుడే: ఒంగోలు ఏబీఎం కళాశాల మైదానంలో ఈ నెల 12వ తేదీ ఉదయం 9.30 గంటలకు జిల్లా అథ్లెటిక్స్ మీట్, జిల్లా జట్ల ఎంపిక నిర్వహించనున్నట్లు అథ్లెటిక్స్ సంఘం కార్యదర్శి పి.జాన్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. అండర్- 14, 16, 18, 20 బాల బాలికల విభాగంలో పోటీలు, ఎంపిక ప్రక్రియ చేపట్టనున్నట్లు చెప్పారు. విజేతలుగా నిలిచి జిల్లా జట్లకు ఎంపికైన క్రీడాకారులు త్వరలో కడప జిల్లా ప్రొద్దుటూరులో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు మూడు పాస్‌పోర్టు సైజు ఫొటోలు, జనన ధ్రువీకరణ పత్రం, పదో తరగతి ఉత్తీర్ణత సర్టిఫికెట్ వెంట తీసుకుని కళాశాల పీడీ కె.డేవిడ్‌రాజు, పీఈటీ ఎన్.కృష్ణను సంప్రదించాలని కోరారు.

నిధులు సకాలంలో ఖర్చుచేయకుంటే మురిగిపోతాయ్

మంత్రి నారాయణ



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి నారాయణ, ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : గిద్దలూరు నగరపంచాయతీకి అందజేసిన నిధులు సకాలంలో ఖర్చు చేయకుంటే మురిగిపోతాయని రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి పి.నారాయణ అన్నారు. ఆయన గురువారం రాత్రి గిద్దలూరు నగరపంచాయతీ కార్యాలయానికి విచ్చేశారు. అభివృద్ధి పనులపై సమీక్షించారు. గిద్దలూరుకు ఈ ఏడాది ఇప్పటికే రూ. 20.33 కోట్లు అందజేశామని తెలిపారు. వీటిలో ఎస్సీఎస్టీ ప్రణాళిక నిధులతో డిసెంబరు కల్లా పనులు పూర్తి చేయాలని అన్నారు. గిద్దలూరులో 1.5 కిలోమీటరు ఉన్న ప్రధాన రహదారి మధ్యలో డివైడర్‌ను ఆధునికీకరించాలని గతంలో ఆదేశించానని, ఎంతవరకు పనులు చేపట్టారని కమిషనర్ పి.కృష్ణమూర్తిని ప్రశ్నించారు. నగరపంచాయతీ తక్కువ ఖర్చుతో అయ్యే పనులు ఎంత ఎక్కువ చేస్తే అంత ఎక్కువ నిధులు మంజూరు చేస్తామని మంత్రి తెలియజేశారు. ఎస్సీ,ఎస్టీ నిధుల వినియోగం ఎంత వరకు వచ్చిందని కమిషనర్ పి.కృష్ణమూర్తిని ప్రశ్నించగా త్వరలో కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి, ఆమోదం పొందిన తరువాత టెండర్లు పిలిచి పనులు చేపడతామని తెలిపారు. ఎమ్మెల్యే ఎం. అశోక్‌రెడ్డి మాట్లాడుతూ నగరపంచాయతీకి అందజేసిన అభివృద్ధి నిధులను వెంటనే ఖర్చుచేసేలా చూస్తామని మంత్రికి హామీ ఇచ్చారు. నగరపంచాయతీ అధ్యక్షురాలు బండారు వెంకటసుబ్బమ్మ, ఎంపీపీ కడప వంశీధర్‌రెడ్డి, తహసీల్దారు జి.విజయలక్ష్మి, కమిషనర్ పి.కృష్ణమూర్తి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.


రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ శిద్దా రాఘవరావు గారికి
షష్ట్యబ్ధి పూర్తి శుభాకాంక్షలతో...
జననేతగా, మచ్చలేని రాజకీయ నాయకునిగా నిత్యం ప్రజాసేవలో
పునీతమౌతున్న నిష్కళంక ప్రజా నాయకులు, అభివృద్ధి ప్రదాత
శ్రీ శిద్దా రాఘవరావు - శ్రీమతి లక్ష్మీపద్మావతి గార్లు
నేడు షష్ట్యబ్ధి మహోత్సవం జరుపుకొంటున్న శుభవేళ మీరు కుటుంబ సమేతంగా
ఇలాంటి వేడుకలు నిండు నూరేళ్లు జరుపుకుంటూ... మరిన్ని ఉన్నతపదవులను
అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ...
శ్రీమతి&శ్రీ శిద్దా రాఘవరావు-లక్ష్మీపద్మావతి గార్లు
రాష్ట్ర పర్యావరణ, అటవీ మరియు
శాస్త్రసాంకేతిక శాఖ మంత్రివర్యులు
శ్రీమతి & శ్రీ
శిద్దా సుధీర్‌కుమార్-లక్ష్మీశృతి
యువ పారిశ్రామికవేత్త
S.SRINIVAS
AUSTIN,USA

హాయ్! బుజ్జీ!!

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Puff = ఊదుట, ఉబ్బు
- కలహం = పోట్లాట

నవ్వుల జల్లులు!



శీను: అమ్మా! పక్కింటాంటీ ఏంటీ, కుర్చీ పట్టుకుని నీ వెనకే తిరుగుతోంది?

తల్లి: నేను కట్టుకున్నది ఆవిడ పట్టుచీరలే!

- **తోట తిరుపతిరావు,** విశాఖపట్నం



తల్లి: గోడను అలా భూతద్దం పెట్టి చూస్తున్నావేంటి?

బిట్టు: నువ్వే కదమ్మా గోడలకు చెవులుంటాయన్నావు. అందుకే వెతుకుతున్నా!

- **మంగళపెల్లి కొమురయ్య,** తొర్రూరు

చిలిపి ప్రశ్న

పరుగులు ఎక్కడ తీస్తారు?

- **ఎం. నాగభూషణం,** మహబూబ్‌నగర్

లంచ్‌బాక్స్‌లు చూడండి... తినడం కుదరదండి!

స్కూలుకు పుస్తకాలతో పాటు తప్పకుండా తీసుకుపోయేదేంటి? ఒక్క నిమిషం ఆలోచించైనా టిఫిన్ బాక్స్ అని చెప్పేస్తాం. ఎందుకంటే అది కూడా మనం బడికి తీసుకుపోయే వాటిల్లో ముఖ్యమైంది. అందుకే ఇష్టమైన కార్టూన్‌పాత్రల బొమ్మలతో, రంగు రంగుల్లో మనకు నచ్చిన ఆకారాల్లో ఉన్న డబ్బాలను కొనుక్కుంటాం. సరేగానీ ఇదంతా ఇప్పుడెందుకు అనే సందేహం వచ్చిందా?

- రకరకాల భోజన డబ్బాలతో ఉందో ప్రదర్శనశాల. పేరు 'లంచ్‌బాక్స్ మ్యూజియం'. అతి పెద్దది కూడా. చూడాలంటే అమెరికా జార్జియాలోని కొలంబస్‌కు వెళ్లాల్సిందే.
- ఇందులో అడుగుపెట్టగానే ఒకటి కాదు రెండు కాదు వరుసల్లో పేర్చిన బోలెడు డబ్బాలు కనిపిస్తాయి. వీటి సంఖ్య దాదాపు 3,500. ప్లాస్టిక్, మెటల్ వంటి రకరకాల పదార్థాలతో చేసినవి ఇవన్నీ.



- అలెన్ ఉడాల్ అనే తాతయ్య సేకరించి పెట్టారీ డబ్బాలన్నింటినీ. 1990 నుంచి ఈ పని మొదలుపెట్టాడట. అలా ఆనాటి డబ్బాల నుంచి అంటే మన నాన్నలు బడికి తీసుకెళ్లిన వాటి నుంచి ఇప్పటి కొత్తరకం లంచ్‌బాక్స్‌ల వరకూ చూడొచ్చు.

మీకు తెలుసా?

- పనిచేసే దగ్గరకు డబ్బాలో భోజనం తీసుకెళ్లే పద్ధతి 200 సంవత్సరాల క్రితమే మొదలైంది.
- 1950 నుంచి 1970ల్లో టిఫిన్ - లంచ్ బాక్స్‌ల అలవాటు ఎక్కువగా పెరిగిందట. రకరకాల అలంకరణలతో మార్కెట్లోకి వచ్చాయట.

నీకో లక్ష్యం ఉండటమే కాదు, దాన్ని ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా సాధించుకునేలా వ్యూహ నైపుణ్యం కూడా ఉండాలి

- **అబ్దుల్ కలాం**

ఎటు చదివినా ఒకటే!

BUSH SAW SUNUNU SWASH SUB.

ఐదు తేడాలు కనుక్కోండి





పట్టికలో పదాలు

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

Z	B	W	K	X	B	R	V	P	L	A	E	V	O	Z
J	P	R	A	J	V	U	O	E	Y	D	R	T	Q	T
P	C	A	L	E	C	N	A	D	U	O	U	B	G	Q
R	I	W	R	A	U	I	F	F	V	X	T	O	K	T
O	S	S	F	T	W	V	G	C	E	D	U	I	R	H
G	U	Q	D	Y	Y	E	A	D	K	A	F	K	E	P
R	M	A	C	N	G	R	O	C	O	L	L	E	G	E
A	L	Z	A	O	E	S	D	A	N	G	S	C	W	A
M	O	Y	R	W	S	I	O	Z	W	T	U	T	S	K
M	O	Q	D	K	N	T	R	B	O	N	C	X	Y	D
X	H	P	S	N	E	Y	H	F	G	R	C	E	S	F
W	C	H	E	N	O	I	T	A	R	B	E	L	E	C
N	S	R	K	V	A	S	G	I	F	T	S	C	U	A
A	B	I	B	G	D	X	C	W	W	R	S	P	K	P
W	A	W	A	R	D	S	S	P	E	C	I	A	L	E

SUCCESS, FUTURE, PROUD, PARTY, GIFT, DINNER, DANCE, GOWN, MUSIC, FRIENDS, CARDS, CELEBRATION, SPECIAL, COLLEGE

సరదా వాక్యాలు

కింది ఖాళీల్లో సరైన శరీర భాగాల పేర్లు రాస్తే వాక్యాలు అర్థవంతం అవుతాయి.

1. ☐☐ ప్రాణం తోకకు వచ్చింది.
2. ☐☐☐ వాసిలో ప్రమాదం తప్పింది.
3. ☐☐ మంచిదైతే ఊరు మంచిదవుతుంది.
4. ☐☐☐ చించుకుంటే కాళ్లమీద పడినట్లు
5. ☐☐ బంధం ఎంతో గొప్పది
6. ☐☐☐☐ లో వైకుంఠం చూపించినట్లు
7. ☐☐☐ కాలాక ఆకులుపట్టుకున్నా లాభం లేదు

- **ఆర్. టీనా శ్రీభవిష్య,** విజయనగరం

మంచు గడ్డలు మునగవెందుకు?

ప్రశ్న: మంచు గడ్డలు నీటిలో ఎందుకు మునగవు?

- **బి. రాజేశ్వర్,** పొన్కల్

జవాబు: ఏయే ద్రవాల్లో ఏయే పదార్థాలు మునుగుతాయో లేదా తేలుతాయో తెలిపే ప్లవన సూత్రాలు పాఠ్యపుస్తకాల్లో ఉన్నాయి. ఒక ద్రవపు సాంద్రత కన్నా అందులో పడిన వస్తువు సాంద్రత తక్కువైతే ఆ పదార్థం తేలుతుందని ఎక్కువైతే మునుగుతుందని, సమానమైతే మునగకుండా తేలకుండా మధ్యలో వేలాడుతుందని ఆ సూత్రాలు తెలుపుతాయి. నీటి సాంద్రతకన్నా మంచు గడ్డ సాంద్రత తక్కువ. అందువల్లే మంచు గడ్డలు నీటిపై తేలుతున్నాయి. ప్రకృతిరీత్యా ఈ ధర్మం ఉండటం వల్లే చాలా తక్కువ ఉష్ణోగ్రత ఉన్న ధ్రువ ప్రాంతాలు, చలి ప్రాంతాల్లో ఉన్న సముద్రపు నీటిపై మంచుగడ్డలు ఉన్నా, కింద ఉన్న నీరు ద్రవరూపంలో ఉండటం వల్ల జలచరాలు బతుకుతున్నాయి. మరో తమాషా ఏంటంటే పైన మంచు గడ్డల బరువు వల్ల కిందున్న నీరు గడ్డకట్టే లక్షణం ఇంకా తగ్గిపోయి ద్రవ రూపంలోనే ఉంటుంది.



- **ప్రొ॥ ఎ.రామచంద్రయ్య,** నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక(తెలంగాణ)

ఒక్కటి చాలు

ఆధారాలతో తెలుగు పదాలు రాయండి

1. Mother ☐ త
2. Lid ☐ త
3. Donor ☐ త
4. Swim ☐ త
5. Grandfather ☐ త
6. Crab ☐ త
7. Pair ☐ త

జవాబులు: **చిలిపిప్రశ్న:** నేలపైన! **సరదా వాక్యాలు :** 1. తల 2. వెంట్రుక 3. నోరు 4. కడుపు 5. పేగు 6. అరచేతి 7. చేతులు **ఒక్కటి చాలు:** 1. మాత 2. మూత 3. దాత 4. ఈత 5. తాత 6. పీత 7. జత **ఐదు తేడాలు కనుక్కోండి:** ఎలుగు తోక, నోరు, పెంగ్విన్ కాలు, రెక్క, గొడుగు

మా చిరునామా: హాయ్‌బుజ్జీ విభాగం, ఈనాడు ప్రధాన కార్యాలయం, రామోజీ ఫిలింసిటీ, అనాజ్‌పూర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రంగారెడ్డి జిల్లా 501 512 email : hai@eenadu.net

2వ పేజీ తరువాయి

మాది ప్రజల ప్రభుత్వం

దర్శి నియోజకవర్గంలో గడిచిన మూడేళ్లలో రూ. 1500 కోట్ల మేర అభివృద్ధి పనులు జరిగాయి. రహదారులు, మౌలిక సదుపాయాలు, భవనాలు, పథకాల ద్వారా ప్రజలకు ఈ మేరకు ఖర్చు చేశాం. ప్రతిపక్షాలకు మాత్రం ఇదేమీ కనిపించడం లేదు. ఏ పల్లెలో చూసినా సీసీ రోడ్లు వేయిస్తున్నాం. అంగన్‌వాడీలు, పంచాయతీలకు సొంత భవనాలు నిర్మిస్తున్నాం. చెక్‌డ్యాములు నిర్మిస్తున్నాం. గతంలో ఏ ప్రభుత్వ ఆధ్వర్యంలోనూ ఇంతలా పనులు జరగలేదు. 20 ఏళ్ల అభివృద్ధిని మూడేళ్లలో చూపించాం.

• నిజానికి రాష్ట్ర విభజన తర్వాత నిధుల లోటుతో పరిపాలన ఎలా అనుకుంటూనే ముఖ్యమంత్రి చంద్రబాబుతో సహా మేమంతా పని చేశాం. రాష్ట్రానికి ఆదాయం పెరగాలి. ప్రజలకు ఉపాధి కల్పించాలి. పనులు జరగాలి, పథకాలు అందించాలనే కోణంలో ఎప్పుడూ ఆలోచిస్తూ పరిపాలన సాగించాం. ఈ వ్యవధిలోనే జిల్లాలో దర్శితోపాటు ఇతర అన్ని నియోజకవర్గాల్లోనూ రూ.వెయ్యి కోట్ల పైబడి ప్రగతి పనులు జరిగాయి.

• జిల్లాకు వెలుగొండ ప్రాజెక్టు ప్రాణాధారం. పూర్తి చేయించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు చర్యలు తీసుకుంటున్నారు. రామాయపట్నం పోర్టు విషయంపైనా చర్చలు జరుపుతున్నాం. జిల్లాను పారిశ్రామికంగా, పర్యాటకంగా అభివృద్ధి చేయాలని లక్ష్యాలు నిర్దేశించుకున్నాం. తాగునీటి సమస్యలు ఎక్కడెక్కడ ఉన్నాయి? వాటిని శాశ్వతంగా నివారించాలంటే పరిష్కారాలేమిటి? అనే ప్రతిపాదనలు సిద్ధం చేశాం. వాటిని మంత్రి నారా లోకేశ్‌కు వివరించి సాధ్యమైనన్ని పనులు చేయిస్తాం.

• దర్శి నియోజకవర్గంలో ఎలాంటి సమస్య ఉన్నా వెంటనే స్పందించి పరిష్కరిస్తున్నాం. జిల్లాలో కరవును శాశ్వతంగా నివారించేలా ప్రణాళికలు ఉన్నాయి. దొనకొండలో అతి త్వరలోనే మెగా పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయి. అక్కడ విమానాల విడి భాగాలు, రక్షణ పరికరాల తయారీ, మోటారు వాహనాల పరికరాల పరీక్షా యూనిట్ వంటి పరిశ్రమలు వచ్చే అవకాశం ఉంది. రెండు నెలల్లోపే ఒక మంచి పరిశ్రమకు కొబ్బరికాయ కొడతాం. కనీసం 25 వేల మందికి ఈ రెండేళ్లలోపు ఉపాధి చూపుతాం.

• జిల్లాలో రాజకీయంగా తెలుగుదేశం పార్టీకి తిరుగులేదు. అన్ని నియోజకవర్గాల్లోనూ బలంగా ఉన్నాం. అక్కడక్కడా సమస్యలు వస్తున్నా, కుటుంబ సమస్యగా భావించి పరిష్కరిస్తున్నాం. కొన్ని నియోజకవర్గాల్లో వివాదాల పరిష్కారం త్వరలోనే జరుగుతుంది. 2019 ఎన్నికల్లో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లోనూ తెదేపా అభ్యర్థులు గెలుపొందుతారు. ఆ దిశగా ఇప్పటి నుంచే అందరం కలిసి పని చేస్తున్నాం. పార్టీలోని కార్యకర్తలు క్రమశిక్షణతో సైనికుల్లా పని చేస్తున్నారు.

• రాష్ట్ర వ్యాప్తంగా మూడు కోట్లకుపైగా మొక్కలు నాటించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడతాం. వనం- మనం కార్యక్రమం ద్వారా ప్రతి పల్లెనూ సస్యశ్యామలం చేస్తాం. నాటిన ప్రతి ఒక్క బతికేలా చర్యలు చేపడతాం. అటవీశాఖపరంగా ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకుంటున్నాం. ఎర్రచందనం అక్రమ రవాణాపై నిరంతరం తనిఖీలు జరుపుతూ సిబ్బంది అప్రమత్తంగా ఉంటున్నారు.

• షష్టి పూర్తి వేడుకను ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉంది. కుటుంబం, నా ప్రజలు, నా అభిమానులు అందరికీ కృతజ్ఞతలు. పేదరికం లేని సమాజం చూడాలన్నదే నా అభిమతం. పనులు, పథకాల అమలు, ప్రజా సంక్షేమంలో రాష్ట్రంలోనే దర్శి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్ది చూపిస్తాను.

నేడు బ్యాంకర్ల కమిటీ సమావేశం

ఒంగోలు అర్బన్: జిల్లా స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం శుక్రవారం స్థానిక సీపీవో సమావేశ మందిరంలో కలెక్టర్ వి.వినయ్‌చంద్ అధ్యక్షతన నిర్వహించనున్నారు. జిల్లా బ్యాంకర్ల కన్సల్టేటివ్ కమిటీ సమావేశానికి ఆర్‌బీఐతోపాటు ఇతర బ్యాంకు అధికారులు, వివిధ సంక్షేమ శాఖల, జిల్లా అధికారులు సమావేశానికి హాజరు కానున్నారు.

భార్యను కడతేర్చిన భర్త

◗ భయంతో బయటకు పరుగులు తీసిన బిడ్డలు ◗ రక్తపు మడుగులో విలవిలలాడుతూ మృతి



రోదిస్తున్న పిల్లలు

కంభం, న్యూస్‌టుడే: కుటుంబ కలహాలతో భార్యను గొడ్డలితో హతమార్చిన సంఘటన గురువారం కంభం పట్టణంలోని స్టార్ సినిమా హాలు సమీపంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన ఆటో డ్రైవరు నూనె రమేష్, గిద్దలూరుకు మండలం చట్రెడ్డిపల్లెకు చెందిన వరలక్ష్మికి 11 ఏళ్ల కిందట వివాహమైంది. నాటి నుంచి ఇద్దరి మధ్య స్పర్థలతో తరచూ గొడవలు జరుగుతుండేవి. ఆ క్రమంలోనే భార్యాభర్తలు పరస్పరం కేసులు పెట్టుకుని కొద్ది రోజులుగా దూరంగా ఉంటున్నారు. వీరికి అర్జున్, అమృత అనే ఇద్దరు బిడ్డలు ఉన్నారు. పిల్లల కోసం రెండు వారాల కిందట పోలీసుల వద్దకు వెళ్లి కౌన్సెలింగ్ తీసుకున్నారు. కొద్ది రోజులుగా కలిసి ఉంటున్నారు. కాగా, గురువారం వారిద్దరి మధ్య ఏం జరిగిందో తెలియరాలేదు. రమేష్ తన భార్య వరలక్ష్మిపై ఇంటి ముందే గొడ్డలితో దాడి చేశాడు. కొన ఊపిరితో ఉన్న వరలక్ష్మిని కాపాడేందుకు స్థానికులు 108కు సమాచారం అందించారు. కానీ, ఆమె మెడ వెనుక వైపు గొడ్డలి వేటు పడటంతో అక్కడికక్కడే రక్తపు మడుగులో ప్రాణాలు విడిచింది. 108 సిబ్బంది వచ్చి పరీక్షించి.. అప్పటికే మృతి చెందినట్లు నిర్ధరించారు. విషయం తెలుసుకున్న మార్కాపురం సీఐ బత్తుల శ్రీనివాసులు, కంభం ఎస్.ఐ. రామానాయక్‌లు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. వరలక్ష్మి కుమారుడు అర్జున్, కుమార్తె అమృత తల్లిని తండ్రి గొడ్డలితో నరకడాన్ని చూసి భయభ్రాంతులకు గురై పరుగులు తీశారు. పాలు పోసేందుకు బయటకు వెళ్లిన నానమ్మ వద్దకు వెళ్లి పిల్లలు విషయం తెలిపారు. తల్లి మృతి చెందిందనే విషయం పూర్తిగా అర్థం చేసుకోలేని ఆ చిన్నారులు భయంతో రోదిస్తున్నారు. జరిగిన సంఘటనపై కేసు నమోదు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు.



మృతదేహాన్ని పరిశీలిస్తున్న సీఐ

విచారణ తీరు... విచారకరం...!

(మొదటిపేజీ తరువాయి)

ఆ భూములు కావాలంటూ అధికారులను ఆశ్రయించారు. అక్రమాలు, అవకతవకల్లో ఆరితేరిన ఆ అధికారి ఆయనకు మద్దతు పలికారు. అనుభవదారులను తప్పించేందుకు చక్రం తిప్పారు. అందుకు ఎకరానికి రూ.80వేలతో వల వేశారు. సింగం గోపీనాథ్ పేరిట పేదలకు రూ. 80 వేల చొప్పున చెక్కులు అందించారు. ఈ అక్రమాలకు స్థానిక ప్రజాప్రతినిధి ఒకరు మధ్యవర్తిగా వ్యవహరించారు. ఇన్ని జరుగుతున్నా విచారణ, చర్యలు లేకపోవడం రెవెన్యూ వ్యవస్థకు మాయనిమచ్చలా మిగులుతోంది.

ఇప్పటికీ ఆగడం లేదు...!

కనపర్తిలోని ప్రభుత్వ భూమిలో పేదల స్వాధీనంలో ఉన్న భూములను పెద్దలు దౌర్జన్యంగా తీసుకున్నారు. అనుభవదారుల అంగీకారం లేకుండానే వారి పేరిట చెక్కులు రాసిచ్చారు. దీనిపై గ్రామానికి చెందిన పలువురు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై విచారణ జరుగుతుండగానే... అక్రమాలు యథేచ్ఛగా సాగిపోతున్నాయి. ఇప్పటికీ ఈ గ్రామంలో రొయ్యల చెరువులు తవ్వుతున్నారు. దశాబ్దాలుగా అనుభవిస్తున్న పేదలను భూముల్లోనికి రానీయడం లేదు. 70 ఎకరాలకు గాను, 40 ఎకరాల భూమిని బినామీల పేరిట రాసుకున్నారు. భూములను నిబంధనలకు విరుద్ధంగా చెరువులుగా మారుస్తున్నారు. స్థానిక ప్రజాప్రతినిధే దగ్గరుండి చెరువులను తవ్విస్తున్నారని ఫిర్యాదు చేసినా స్పందన ఉండటం లేదు. అనుభవిస్తున్న భూములను తమ పేరిట ఆన్‌లైన్ చేయించడానికి రూ. 4 లక్షల నగదు, 4 ఎకరాల భూమిని అప్పగించాలని ప్రజాప్రతినిధి బేరం పెట్టినట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఇవన్నీ ఆధార సహితంగా రెవెన్యూ అధికారులకు ఇచ్చినా విచారణలో జాప్యం వారిలో ఆందోళన కలిగిస్తోంది.

ఉసూరుమంటూ వెళ్లిపోయారు...!

ఈ భూముల అక్రమాలపై నాగులుప్పలపాడుకు ఇన్‌ఛార్జి తహసీల్దారుగా పని చేసిన నరసింహారావు విచారణ జరిపారు. తనకేమీ పట్టనట్లు తనకు ఆధారాలు లభ్యం కాలేదని, చాలా ఆరోపణలను ఆయన దాటవేశారు. దీంతో విచారణ తీరుపై స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేశారు. విచారణ సరిగా జరగలేదని ఉన్నతాధికారులు కూడా గ్రహించారు. మరింత లోతుగా విచారణ జరపాలని ఆర్డీవో శ్రీనివాసరావు విచారణ చేపట్టారు. ఫిర్యాదుదారులతో పాటు, ఆరోపణలు ఎదుర్కొంటున్న సర్పంచి చాట్ల నారాయణ, చెక్కులను అందించిన సింగం గోపీనాథ్, అప్పటి తహసీల్దారు బి.వి.రమణారావు తదితరులు కూడా గురువారం తన ఎదుట హాజరుకావాలంటూ ఆర్డీవో వారికి ఈ నెల మూడో తేదీ నోటీసులు జారీ చేశారు. కానీ, ఈ విచారణకు గురువారం కేవలం ఫిర్యాదుదారులు మాత్రమే వచ్చారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులు, సర్పంచి, కొనుగోలు చేసిన ఎవ్వరూ రాలేదు. దీంతో ఫిర్యాదుదారుల నుంచి ఆర్డీవో వివరాలు సేకరించారు. వారి వాదనను నోట్ చేసుకున్నారు. ఈ విషయమై ఆర్డీవో శ్రీనివాసరావు 'ఈనాడు'తో మాట్లాడుతూ తప్పు చేసిన వారు, ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు విచారణకు రాలేదని చెప్పారు, హాజరుకాని వారికి మరోసారి నోటీసులు అందిస్తానని, ఈ సారి రాకుంటే వచ్చిన వారి వాదనను పరిగణనలోకి తీసుకుంటామని చెప్పారు.

నేడు ఒంగోలుకు రానున్న మంత్రులు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఒంగోలులోని ఏ1 ఫంక్షన్‌హాల్లో శుక్రవారం జరగనున్న రాష్ట్ర అటవీశాఖ మంత్రి శిద్దా రాఘవరావు షష్టిపూర్తి వేడుకల్లో పాల్గొనేందుకు ఏడుగురు మంత్రులు రానున్నారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పి. నారాయణ, మానవవనరులశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు, ఎక్సైజ్‌శాఖ మంత్రి జవహర్, ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి అయ్యన్నపాత్రుడు, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి నక్కా ఆనంద్‌బాబు, యువజన, క్రీడలశాఖ మంత్రి కొల్లు రవీంద్ర, రవాణాశాఖ మంత్రి అచ్చెన్నాయుడుతోపాటు, ఏపీ రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి హాజరుకానున్నట్లు అధికారిక సమాచారం అందినట్లు ఆర్డీవో కె.శ్రీనివాసరావు తెలిపారు.

జనరల్ స్టడీస్
భారతదేశ చరిత్ర

ప్రతిభ

సాంఘిక, మత సంస్కరణలు ఉద్యమాలు



★ స్వామి వివేకానందుడు 'అన్ని జాతుల్లో ఉన్న పేదలే నేను విశ్వసించే ఏకైక దైవం' అని పేర్కొన్నారు.

★ 1893 లో అమెరికాలోని చికాగో నగరంలో జరిగిన కార్యక్రమంలో స్వామి వివేకానంద హిందూ మత గొప్పతనం గురించి ప్రసంగించారు.

'సతి' విధానాన్ని రద్దు చేసింది ఎవరు..?



- రచయిత
బి. నాగరాజు
అసిస్టెంట్ ప్రొఫెసర్

1. 1828 లో బ్రహ్మసమాజాన్ని స్థాపించింది ఎవరు?
1) దయానంద సరస్వతి
2) కేశవ చంద్రసేన్
3) దేవేంద్రనాథ్ ఠాగూర్
4) రాజా రామమోహన్‌రాయ్

2. బ్రహ్మ సమాజానికి కార్యదర్శిగా పని చేసిన వ్యక్తి ఎవరు?
1) కేశవ చంద్రసేన్ 2) రామచంద్ర విద్యావాగీష్
3) దేవేంద్రనాథ్ ఠాగూర్ 4) తారాచంద్

3. రాజా రామమోహన్‌రాయ్ కృషి ఫలితంగా 1829 లో సతి విధానాన్ని రద్దు చేసింది ఎవరు?
1) విలియం జోన్స్ 2) విలియం స్లీమెన్
3) విలియం బెంటింక్ 4) లార్డ్ డల్హౌసీ

4. రాయ్ జీవిత కథను రాసింది ఎవరు?
1) సోఫియా డాబ్సన్ కొలెట్ 2) విలియం డిగ్బీ
3) హెన్రీ డెరిజియో 4) తారాచంద్

5. బ్రహ్మధర్మం అనే గ్రంథాన్ని రచించింది ఎవరు?
1) దేవేంద్రనాథ్ ఠాగూర్ 2) ద్వారకానాథ్ ఠాగూర్
3) రవీంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు

6. 1872 లో స్వదేశస్థుల వివాహ చట్టం రావడానికి కృషి చేసిన భారతీయుడు ఎవరు?
1) రాజా రామమోహన్‌రాయ్
2) కేశవ చంద్రసేన్
3) ఈశ్వరచంద్ర విద్యాసాగర్
4) రామచంద్ర విద్యావాగీష్

7. భారతదేశంలో తొలి కార్మిక పత్రిక 'శ్రమజీవి'ని ఎవరు స్థాపించారు?
1) బాబూ శశిపాద బెనర్జీ 2) కేశవ చంద్రసేన్
3) ఆత్మారాం పాండురంగ
4) ఈశ్వరచంద్ర విద్యాసాగర్

8. ఈశ్వరచంద్ర విద్యాసాగర్ కృషి ఫలితంగా చేసిన చట్టం?
1) సతి రద్దు చట్టం
2) బాల్య వివాహాల నిషేధ చట్టం
3) నరబలి రద్దు చట్టం
4) వితంతు పునర్వివాహ చట్టం

9. భారతదేశంలో తొలి వితంతు పునర్వివాహం 1856 లో ఏ నగరంలో జరిగింది?
1) రాజమండ్రి 2) కాకినాడ 3) కలకత్తా 4) బొంబాయి

10. దక్కన్ ఎడ్యుకేషనల్ సొసైటీని స్థాపించింది ఎవరు?
1) ఆత్మారాం పాండురంగ 2) ఎం.జి. రనడే
3) ఆర్.జి. భండార్కర్ 4) పండిత రమాబాయి

11. 1873 లో సాధారణ ధర్మసభను స్థాపించింది ఎవరు?
1) ఆనందమోహన్ బోస్ 2) కేశవ చంద్రసేన్
3) బాబూ శశిపాద బెనర్జీ 4) శివనాథశాస్త్రి

12. సులభ్ సమాచార్ పత్రికను నడిపింది ఎవరు?
1) బాబూ శశిపాద బెనర్జీ 2) కేశవ చంద్రసేన్
3) దేవేంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు

13. వితంతు వివేకం, బెంగాల్ చరిత్ర లాంటి గ్రంథాలను రచించింది ఎవరు?
1) ఈశ్వరచంద్ర విద్యాసాగర్
2) రాజా రామమోహన్‌రాయ్
3) కేశవ చంద్రసేన్ 4) శశిపాద బెనర్జీ

14. దేవదాసీ వ్యవస్థ నిర్మూలనకు కృషి చేసింది ఎవరు?
1) కేశవ చంద్రసేన్
2) రఘుపతి వెంకటరత్నం నాయుడు
3) కందుకూరి వీరేశలింగం 4) సత్యమూర్తి

15. బొంబాయిలో 'శారదాసదన్'ను స్థాపించింది ఎవరు?
1) సావిత్రిబాయి పూలే
2) పండిత రమాబాయి సరస్వతి
3) తారాబాయి షిండే 4) ఉన్నవ లక్ష్మీబాయమ్మ

16. 'లోకహితవాది'గా పేరొందిన వ్యక్తి ఎవరు?
1) రఘుపతి వెంకటరత్నం 2) రఘుపతి వెంకయ్య
3) కందుకూరి వీరేశలింగం
4) గోపాల్ హరిదేశ్‌ముఖ్

17. కిందివారిలో విభిన్నమైన వారిని గుర్తించండి.
1) డి.కె. కార్వే 2) ఆత్మారాం పాండురంగ
3) ఎం.జి. రనడే 4) ఆర్.జి. భండార్కర్

18. 'వేదాలకు మరలండి' అనే నినాదాన్ని ఇచ్చినవారు?
1) స్వామి వివేకానంద 2) స్వామి విరజానంద
3) స్వామి దయానంద 4) రాజా రామమోహన్‌రాయ్

19. దయానంద సరస్వతికి సంబంధించి సరికానిది ఏది?
1) సత్యార్థ ప్రకాశిక గ్రంథాన్ని రచించారు
2) సాంఘిక శుద్ధి ఉద్యమాన్ని నడిపారు
3) బోధనలు హిందీలో, రచనలు సంస్కృతంలో సాగాయి
4) అన్నీ సరైనవే

20. ఆర్య సమాజ గురుకులశాఖ ప్రధాన కేంద్రం ఏది?
1) కేదారినాథ్ 2) హరిద్వార్
3) లాహోర్ 4) గంగోత్రి

21. దయానందుడి అనంతరం ఆర్య సమాజాన్ని నడిపింది, నాయకత్వం వహించింది ఎవరు?
1) లాలా లజపతిరాయ్ 2) లాలా హంసరాజ్
3) స్వామి విరజానంద 4) స్వామి శ్రద్ధానంద

22. 'పురోహితులు మహా అపవిత్రులు, పండితులు పురోహితుల కన్నా భ్రష్టులు, అజ్ఞానులు' అన్నదెవరు?
1) స్వామి శ్రద్ధానంద 2) లాలా లజపతిరాయ్
3) గోపాల్ హరిదేశ్‌ముఖ్ 4) ఎం.జి. రనడే

23. దయానంద్ ఆంగ్లో వైదిక కళాశాలను ఎక్కడ స్థాపించారు?
1) హరిద్వార్ 2) లాహోర్
3) పెషావర్ 4) అడయార్

24. 'నదులన్నీ సముద్రంలో కలిసినట్లే, మతాలన్నీ భగవంతుడిలో విలీనమవుతాయి' అన్నదెవరు?
1) స్వామి దయానంద 2) స్వామి వివేకానంద
3) రామకృష్ణ పరమహంస 4) అనిబిసెంట్

25. 'ప్రబుద్ధ భారత్' అనే ఆంగ్ల పత్రికను నిర్వహించింది ఎవరు?
1) స్వామి వివేకానంద 2) రామకృష్ణ పరమహంస
3) శిశిర్‌కుమార్ ఘోష్ 4) కేశవ చంద్రసేన్

26. 1878 లో సాధారణ బ్రహ్మ సమాజాన్ని స్థాపించింది ఎవరు?
1) శివనాథశాస్త్రి 2) ఆనంద్‌మోహన్ బోస్
3) 1, 2 4) ఎవరూ కాదు

27. 1875 లో అమెరికాలోని ఏ నగరంలో దివ్యజ్ఞాన సమాజాన్ని స్థాపించారు?
1) శాన్‌ఫ్రాన్సిస్కో 2) వాషింగ్టన్
3) న్యూయార్క్ 4) మిసిసిపి

28. అలీఘర్ ఉద్యమాన్ని నిర్వహించింది ఎవరు?
1) సర్ సయ్యద్ అహ్మద్‌ఖాన్
2) నవాబ్ అబ్దుల్ లతీఫ్
3) ధర్మనిజామి 4) షరియతుల్లా

29. 'సుందర భారత వధువుకు హిందువులు, ముస్లింలు రెండు కన్నుల లాంటి వారు' అన్నదెవరు?
1) జిన్నా 2) సయ్యద్ అహ్మద్‌ఖాన్
3) మహ్మద్ ఇక్బాల్ 4) మౌలానా అబ్దుల్ కలాం

30. నామ్‌ధారీ ఉద్యమానికి నాయకుడు ఎవరు?
1) భాయి దయాల్‌సింగ్ 2) భాయి దర్బార్‌సింగ్
3) భాయి రాంసింగ్ 4) భాయి సుందర్‌సింగ్

31. ఆత్మగౌరవ ఉద్యమాన్ని ప్రారంభించిందెవరు?
1) పి. త్యాగరాయ చెట్టి 2) జ్యోతిరావు పూలే
3) రామస్వామి నాయకర్ 4) అంబేద్కర్

32. 'ఒకే మతం, ఒకే కులం, ఒకే దైవం' అనే విధానాన్ని ప్రచారం చేసింది ఎవరు?
1) రాజా రామమోహన్‌రాయ్
2) స్వామి దయానంద సరస్వతి
3) స్వామి వివేకానంద 4) ఎవరూ కాదు

33. 1924 లో వైకోం సత్యాగ్రహాన్ని నిర్వహించింది?
1) అంబేద్కర్ 2) జ్యోతిరావు పూలే
3) నారాయణగురు
4) పెరియార్ రామస్వామి నాయకర్

34. 'గులాంగిరి' గ్రంథాన్ని రచించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) బి.ఆర్. అంబేద్కర్
3) భాగ్యరెడ్డి వర్మ 4) ఓంప్రకాశ్ వాల్మీకి

35. 1848 లో తొలి బాలికా పాఠశాలను ఎక్కడ ప్రారంభించారు?
1) రాజమండ్రి 2) ధవళేశ్వరం
3) బొంబాయి 4) పుణె

36. 'తహరీఖ్ ఉల్ అఖ్లాక్' అనే పత్రికను ఎవరు నిర్వహించారు?
1) నవాబ్ అబ్దుల్ లతీఫ్ 2) థియోడర్ బెక్
3) దాదాభాయ్ నౌరోజీ 4) సయ్యద్ అహ్మద్‌ఖాన్

37. 'నేను సోషలిస్ట్‌ని అని ప్రకటించుకున్న తొలి భారతీయుడు ఎవరు?
1) ఎం.ఎన్. రాయ్ 2) జయప్రకాశ్ నారాయణ్
3) స్వామి వివేకానంద 4) సుభాష్ చంద్రబోస్

38. రహస్య సిద్ధాంతం అనే గ్రంథాన్ని రచించింది?
1) అనిబిసెంట్ 2) జిడ్డు కృష్ణమూర్తి
3) జి.ఎస్. అరుండేల్ 4) మేడం బ్లావెట్‌స్కీ

39. వేద సమాజాన్ని దక్షిణ భారత బ్రహ్మ సమాజంగా రూపొందించింది ఎవరు?
1) మన్నవ బుచ్చయ్య పంతులు
2) కందుకూరి వీరేశలింగం
3) శ్రీధరనాయుడు 4) దేశిరాజు పెదబాపయ్య

40. అకాళీదళ్‌ను ఎప్పుడు స్థాపించారు?
1) 1910 2) 1920 3) 1924 4) 1930

41. సమాధులు, స్మశానాలను ధ్వంసం చేస్తూ, కసాయి వారిని హత్య చేసిన సిక్కు ఉద్యమం ఏది?
1) నామ్‌ధారీ 2) నిరంకారీ 3) కూకా 4) అకాళీదళ్

42. 1888 లో బొంబాయిలో మహాత్మ బిరుదుతో సత్కారం అందుకున్న వ్యక్తి ఎవరు?
1) గాంధీజీ 2) జ్యోతిరావు పూలే
3) గోపాల్ హరిదేశ్‌ముఖ్ 4) ఎవరూ కాదు

43. 'కుడి అరశు' అనే వారపత్రికను నడిపింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) రామస్వామి నాయకర్
3) నారాయణ గురు 4) అంబేద్కర్

44. 1901 లో కొరేగావ్ రైల్వేస్టేషన్‌లో కులవివక్ష ఎదుర్కొన్న వ్యక్తి ఎవరు?
1) అంబేద్కర్ 2) ఓంప్రకాశ్ వాల్మీకి
3) జ్యోతిరావు పూలే 4) భాగ్యరెడ్డి వర్మ

45. 'జుఠాన్' అనే పేరుతో ఆత్మకథను రాసుకున్నది ఎవరు?
1) అంబేద్కర్ 2) ఓంప్రకాశ్ వాల్మీకి
3) జ్యోతిరావు పూలే 4) రామస్వామి నాయకర్

46. 1944 లో ద్రవిడ కజగం (DK) పార్టీని స్థాపించింది?
1) రామస్వామి నాయకర్ 2) అన్నాదురై
3) కరుణానిధి 4) పి. త్యాగరాయ చెట్టి

47. కులప్రసక్తి లేని దేవాలయాలను నిర్మించింది ఎవరు?
1) రామస్వామి నాయకర్ 2) రామానుజాచార్యులు
3) రామానందుడు 4) నారాయణ గురు

48. 'శ్రామిక కులాలైన శూద్రులు, అంటరాని కులాలైన అతి శూద్రులు కలిసి పోరాడితేనే కుల వివక్ష పోతుంది' అన్నదెవరు?
1) జ్యోతిరావు పూలే 2) అంబేద్కర్
3) ఓంప్రకాశ్ వాల్మీకి 4) బాతుల వెంకట్రావ్

49. 1873 లో సత్యశోధక సమాజాన్ని స్థాపించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) అంబేద్కర్
3) ఓంప్రకాశ్ వాల్మీకి 4) నారాయణ గురు

50. 1903 లో 'నారాయణ ధర్మ పరిపాలనా యోగం' సంస్థను స్థాపించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) నారాయణ గురు
3) రామస్వామి నాయకర్
4) స్వామి దయానంద సరస్వతి

51. ఎగువ కులంలో సంస్కరణోద్యమాన్ని ప్రారంభించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) నారాయణ గురు
3) రామస్వామి నాయకర్ 4) అంబేద్కర్

52. ఇండిపెండెంట్ లేబర్ పార్టీని స్థాపించింది ఎవరు?
1) అంబేద్కర్ 2) సుభాష్ చంద్రబోస్
3) జవహర్‌లాల్ నెహ్రూ 4) లార్డ్ అట్లీ

53. రాజా రామమోహన్‌రాయ్ మరణానంతరం ఎవరి ఆర్థిక సహకారంతో బ్రహ్మ సమాజాన్ని నిర్వహించారు?
1) దేవేంద్రనాథ్ ఠాగూర్ 2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
3) రామచంద్ర విద్యావాగీష్ 4) ద్వారకనాథ్ ఠాగూర్

54. 1929 నాటి శారదా చట్టం ప్రకారం బాలికలు, బాలుర వివాహ వయసెంత?
1) 12, 14 2) 14, 16 3) 18, 21 4) 10, 12

55. పాట్నా, కలకత్తాల్లో ముస్లిం పాఠశాలలు (మదర్సాలు) స్థాపించింది ఎవరు?
1) సావిత్రిబాయి పూలే 2) రమాబాయి సరస్వతి
3) తారాబాయి షిండే 4) రోకియా సఖావత్

56. యంగ్ బెంగాల్ ఉద్యమాన్ని నిర్వహించింది ఎవరు?
1) హెన్రీ డెరిజియో 2) రాజా రామమోహన్‌రాయ్
3) డేవిడ్ హేర్ 4) అలెగ్జాండర్ డఫ్

57. కింది అంశాలను జతపరచండి.
i) సంవాద కౌముది a) కేశవ చంద్రసేన్
ii) సులభ్ సమాచార్ b) రాజా రామమోహన్‌రాయ్
iii) తత్వబోధిని c) రఘుపతి వెంకటరత్నం
iv) బ్రహ్మ ప్రకాశిక d) దేవేంద్రనాథ్ ఠాగూర్
1) i-a, ii-b, iii-c, iv-d 2) i-b, ii-a, iii-d, iv-c
3) i-d, ii-c, iii-b, iv-a 4) i-c, ii-d, iii-a, iv-b

58. సంగత్‌సభ (సంగీత సభ)ను ప్రారంభించింది ఎవరు?
1) రాజా రామమోహన్‌రాయ్
2) దేవేంద్రనాథ ఠాగూర్ 3) కేశవ చంద్రసేన్
4) ఈశ్వరచంద్ర విద్యాసాగర్

జవాబులు

1-4	13-1	25-1	37-3	49-1
2-4	14-2	26-3	38-4	50-2
3-3	15-2	27-3	39-3	51-2
4-1	16-4	28-1	40-2	52-1
5-1	17-1	29-2	41-3	53-4
6-2	18-3	30-3	42-2	54-2
7-1	19-2	31-3	43-2	55-4
8-4	20-2	32-4	44-1	56-1
9-3	21-4	33-4	45-2	57-2
10-2	22-3	34-1	46-2	58-3.
11-3	23-2	35-4	47-4	
12-2	24-3	36-4	48-1	

మీ అభిప్రాయాలు పంపాల్సిన ఈమెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net

1. Recently State-owned oil firms IOC, BPCL and HPCL signed an agreement to jointly set up the world's largest refinery and petro-chemical complex in:
a) Maharashtra b) Gujarat
c) Rajasthan d) Karnataka

2. Recently in an attempt to reduce the number of deaths of endangered wildlife in Thar Desert, new "rescue wards" have come up in the far-flung rural areas of Jodhpur. Thar Desert does not lie in:
a) Gujarat b) Haryana
c) Madhya Pradesh d) Punjab

3. Recently Reserve Bank of India has put which bank under prompt corrective action (PCA) due to a sharp increase in bad loans?
a) Union Bank of India
b) Central Bank of India
c) United Bank of India d) IDBI Bank

4. Recently India has decided for the first time to place a dedicated cell to promote investments of which country in India?
a) Canada b) USA
c) Australia d) Russia

5. The National Physical Laboratory (NPL), part of the Council of Scientific & Industrial Research and the only agency in India that is authorised to maintain Indian Standard Time (IST). It is located in:
a) Mumbai b) Allahabad
c) New Delhi d) Kolkata

6. Recently a team of experts at the Indian Institute of Technology - Kharagpur has fashioned a hybrid material based on silk protein called:
a) Silk Lyptonn b) Silk Fibroin
c) Silk Ranyon d) Silk Tinyton

7. Recently the Ministry of Health and Family Welfare has launched 'IDCF' in order to intensify efforts to reduce child deaths due to:
a) Diphtheria b) Tuberculosis
c) Diarrhoea d) Tetanus

8. Who has been appointed as India's ambassador to the European Union (EU) in June 2017?



a) Gaitri Issar Kumar
b) Ajit Vinayak Gupte
c) Reenat Sandhu
d) Ranjan Deepak

9. The government is set to roll out the 'Mission Parivar Vikas' programme to improve family planning services in how many districts of India?
a) 56 b) 78 c) 104 d) 146

10. Name the 1st Indian woman who has been elected as member of International Tribunal for the Law of the Sea (ITLOS)?
a) Sumedha Puri b) Anandita Razdan
c) Koel Agrahari d) Neeru Chadha

11. Recently Anglo American's diamond unit De Beers launched the world's largest diamond exploration vessel off the coast of:
a) South Africa b) Chile
c) Namibia d) Egypt

12. Recently the Asian Infrastructure Investment Bank (AIIB) approved it's first-ever equity investment, worth .... to catalyze private capital for infrastructure projects in India.
a) $ 70 million b) $110 million
c) $150 million d) $230 million

13. Who was the first Indian woman driver competed in one of the highest classes of Formula racing in the country at the upcoming JK Tyre-FMSCI National racing championship?



a) Radha Menon b) Aprajita Sehgal
c) Mira Erda d) Ritu Das

★ Which among the following space organizations revealed 10 new rocky, Earth-sized planets that could potentially have liquid water and support life in June 2017? *Ans: c*
a) Indian Space Research Organisation (ISRO)
b) Japan Aerospace Exploration Agency (JAXA)
c) National Aeronautics and Space Administration (NASA)
d) Russian Federal Space Agency (RFSA)

ప్రతిభ

Tiger State of India is...

14. According to the study by UK-based Money Super Market what is the present rank of India in survey of nations with the lowest global environmental impact?
a) 34th b) 46th c) 57th d) 75th

15. Who is not among the three countries that will participate in Malabar 2017, a joint mid-summer exercise aimed at addressing shared threats to maritime security in the Indo-Asia Pacific region?
a) Japan b) USA
c) Indonesia d) India

16. David Grossman has won the Man Booker International Prize for his novel "A Horse walks into a bar". David Grossman belongs to:



a) Uganda
b) Canada
c) Australia d) Israel

17. Recently the government, through a notification amending a prevention of money laundering law, has made it mandatory to provide Aadhaar to open a bank account and to conduct a transaction of .... or more.
a) Rs.20,000 b) Rs.50,000
c) Rs.1,00,000 d) Rs.2,50,000

18. According to Environment Minister Dr. Harsh Vardhan, India is committed to achieve Land Degradation Neutrality by the year:
a) 2020 b) 2025 c) 2030 d) 2050

19. Recently which of the following country ratified automatic exchange of financial account information with India and 40 other jurisdictions to facilitate immediate sharing of details on suspected black money?
a) Belarus b) Switzerland
c) Russia d) USA

20. In order to boost G&J sector in the region Gem & Jewellery Training Institute, a first of its kind in Southern India is to be set up in:
a) Kochi b) Palakkad
c) Udupi d) Mangalore

21. In an attempt to keep India's regional navigation satellite system fully operational, ISRO is preparing to launch a back-up for IRNSS-1A, one of the seven satellites in the constellation. What is the name of its regional navigation satellite system?
a) GAGAN b) NavIC
c) Galileo d) None of the above

22. Recently which of the following countries's scientists have found that using blue-green algae and light to trigger photosynthesis could help treat cardiac disease, the top cause of death globally?
a) Japan b) Germany
c) USA d) China

23. Recently P.N.Bhagwati passed away. He was the:
a) Former Chief Election Commissioner of India
b) Former Chief Justice of India
c) Former Indian cricket test team captain
d) First Chief Information Commissioner of India

Current Affairs

24. Gorkha Janmukti Morcha has been in the news, because it has been campaigns for the creation of a separate state Gorkhaland within India, out of districts in the north of which of the following states of India?
a) Tamil Nadu b) West Bengal
c) Uttar Pradesh d) Madhya Pradesh

25. Dr. Mahesh Sharma, Minister of State (Independent charge) for Culture & Tourism launched the implementation of the "National Mission on Cultural Mapping of India' at:
a) Mathura, Uttar Pradesh
b) Chitradurga, Karnataka
c) Tiruchirapalli, Tamil Nadu
d) Kurnool, Andhra Pradesh

26. How many new Post Office Passport Seva Kendras (POPSKs) has been launched by Government of India in June 2017?
a) 50 b) 149 c) 100 d) 500

27. Which is the country's first public transport system to reserve jobs for members of the third gender people in June 2017?
a) Kolkata Metro b) Hyderabad Metro
c) Kochi Metro d) Delhi Metro

28. Sardar Sarovar Dam is being built on which of the following rivers?
a) Tapi b) Krishna
c) Narmada d) Godavari

29. Which of the following states of India is poised to fortify its position as the "Tiger State of India" with major reserves indicating an increase in the tiger population as per the annual census completed recently?
a) Karnataka b) Assam
c) Gujarat d) Rajasthan

30. The Indian Space Research Organisation (ISRO) has progressed to the testing of subsystems in the development of a semi-cryogenic engine for rockets with heavier payload capacity. The semi-cryogenic engine uses a combination of which of the following as propellants?
a) Liquid oxygen (LOX)
b) Refined kerosene (Isrosene)
c) Solid lithium (SLM)
d) Both (a) and (b)

31. Who among the following won the doubles title in the $60,000 ITF women's tennis tournament in June 2017?
a) Prarthana Thombare and Kotomi Takahata
b) Prarthana Thombare and Natcharee Teerachodjiranon
c) Prarthana Thombare and Yu-Yun Li
d) Prarthana Thombare and Natasha Sengphrachanh

32. Right to Information Act reveals that the Election Commission of India had ordered registration of FIR against the Chief Minister and others for alleged electoral malpractices during the Dr. Radhakrishnan Nagar by-election of which of the following states?
a) Tamil Nadu b) West Bengal
c) Goa d) Karnataka

33. A Street in Thuruthi ward of Kasaragod municipality that was recently named 'Gaza', a reference to the disputed strip of land between which of the following countries?
a) Israel and Egypt b) Israel and Syria
c) Israel and Libya d) Israel and Jordon

34. Which among the following Palaces has becomes first Indian building to get trademark in June 2017?
a) Mysore Palace b) Taj Mahal Palace
c) Nizam Palace
d) Raja Maharanjith Singh Palace

35. The 106th Session of International Labour Conference (ILC) was held from 5-16th June 2017 in:
a) USA b) South Africa
c) Switzerland d) Norway

36. How many member countries are there in the Asian Infrastructure Investment Bank?
a) 80 b) 10 c) 50 d) 40

37. Reserve Bank of India said its internal advisory committee (IAC) had identified 12 accounts, which account for .... % of non-performing assets of the Indian banking system for immediate resolution under the Insolvency and Bankruptcy Code (IBC).
a) 30 b) 25 c) 20 d) 15

38. The 'Make in India' initiative unveiled by Prime Minister Narendra Modi in 2014, provided the supply side intervention(s) of which of the following?
a) FDI reforms
b) Ease of doing business
c) Scaling up physical infrastructure and competitive federalism
d) All of the above

39. Which among the following country's cricket team has won its maiden ICC Champion Trophy in June 2017?
a) India b) England
c) Pakistan d) South Africa

40. Who among the following won the Indonesia Open men's singles trophy in June 2017?
a) Sai Praneeth b) Son Wan Ho
c) Kidambi Srikanth d) Kazumasa Sakai

Key

1-a	10-d	19-b	28-c	37-b
2-c	11-c	20-c	29-a	38-d
3-b	12-c	21-b	30-d	39-c
4-d	13-c	22-c	31-a	40-c
5-c	14-d	23-b	32-a	
6-b	15-c	24-b	33-a	
7-c	16-d	25-a	34-b	
8-a	17-b	26-b	35-c	
9-d	18-c	27-c	36-a	



రైల్వేట్రాక్‌ను పరిశీలిస్తున్న కృష్ణకిశోర్‌సింగ్

రైల్వే విద్యుత్తు లైను పనుల పరిశీలన

కంభం, న్యూస్‌టుడే : కంభం నుంచి దిగువ మెట్ట వరకు ఏర్పాటు చేసిన విద్యుత్తు లైనుకు విద్యుత్తు సరఫరా చేసేందుకు కమిషనర్ ఆఫ్ రైల్వే సేఫ్టీ అధికారి కృష్ణకిశోర్‌సింగ్, డీఆర్‌ఎం భూమా కంభం వచ్చారు. గురువారం కంభం రైల్వేస్టేషన్‌లో విద్యుత్తు లైను పనులు, రూట్‌మ్యాప్‌లను పరిశీలించారు. ట్రాక్ వెంట ఆర కిలోమీటరుకు పైగా కాలిబాటన వెళ్లి ట్రాక్‌ను విద్యుత్తు లైన్‌ను స్వయంగా పరిశీలించారు. విద్యుత్తు సరఫరాలో తీసుకోవలసిన జాగ్రత్తలపై డీఆర్‌ఎం భూమా, ఇంజినీరింగ్ ఉన్నతాధికారులతో ముచ్చటించారు. ముందుగా రైల్వే స్టేషన్‌లో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయన వెంట వివిధ శాఖల అధికారులు సిబ్బంది ఉన్నారు. అనంతరం జేబీకృష్ణాపురం, సోమిదేవుపల్లి, సత్యవోలు స్టేషన్లను పరిశీలించారు. గిద్దలూరు వెళ్లారు.

నేడు భాషా పండితులకు పదోన్నతుల కౌన్సెలింగ్

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: జిల్లా పరిషత్, ప్రభుత్వ యాజమాన్యాల పరిధిలోని లాంగ్వేజ్ పండిట్లకు పదోన్నతుల కౌన్సెలింగ్ శుక్రవారం ఒంగోలులోని జడ్పీ పాత సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు డీఈవో విజయభాస్కర్ తెలిపారు. తెలుగు, హిందీ, ఉర్దూ, సంస్కృతం ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితాను వెబ్‌సైట్‌లో ఉంచామన్నారు. జిల్లా పరిషత్, యాజమాన్య పరిధిలోని పాఠశాలల్లో మొత్తం 100 ఖాళీలు ఉండగా వాటిలో ఎస్‌ఏ తెలుగు 66, హిందీ 31, ఉర్దూ రెండు, సంస్కృతం ఒక పోస్టు ఖాళీగా ఉన్నట్లు వివరించారు. వెబ్‌సైట్‌లో ఉంచిన సీనియారిటీ జాబితాలోని ఉపాధ్యాయులు సర్వీసు రిజిస్టరు, కుల ధ్రువీకరణ, విద్యార్హత పత్రాలతో శుక్రవారం మధ్యాహ్నం 2.30 గంటలకు పాత జడ్పీ సమావేశ మందిరానికి రావాలని కోరారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ధనాభివృద్ధికి శ్రావణ శుక్రవారం రోజు ఏం చేయాలి? వాస్తు దోషాలను సులభంగా తొలగించుకోవడం ఎలా?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: నువ్వే కావాలి (తరుణ్, రిచా).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': ఘుమఘుమలు 'కాజూ మటర్ పన్నీర్', మీచేతి వంట 'బీట్‌రూట్ కుర్మా', 'గోబీ పుదీనా రైస్', జస్ట్ ఎ మినిట్ 'కొబ్బరి నువ్వుల బర్ఫీ' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: వీర (రిపీట్), 05-30: ఆడాళ్లా మజాకా! (హైదరాబాద్ - సఫిల్‌గూడ అతివలు ఉత్సాహంగా పాల్గొన్న గేమ్ షో...), 06-00: శ్రీభాగవతం (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్: కంప్లీట్ కామెడీ షో, 10-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం..

ఈటీవీ ప్లస్

ఉదయం
11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం
12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 గీత...సుబ్రమణ్యం రిపీట్
01:15 ఎవడి గోల వాడిదే రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పటాస్ పంచెస్
సాయంత్రం
04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 ఈ-జంక్షన్ రిపీట్
09:00 పటాస్ రిపీట్
09:30 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు
09:45 టాప్స్
10:00 గీత...సుబ్రమణ్యం
10:15 ఎవడి గోల వాడిదే
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ. 6:00, సా. 5:00 రా. 11:00)
- ★ ఆయుష్ (ఉ. 6:30)
- ★ యోగమంత్ర (ఉ. 7:00, సా. 5:30, రా. 10:30,11:30)
- ★ హెల్దీ & టేస్టీ – హెల్దీ డయాబెటిక్ (ఉ. 7:30)
- ★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ - (ఉ. 8:30, మ. 1:00, సా. 6:00, రా. 8:30)
- ★ డా. ఈటీవీ – (ఉ. 9:00, 11.00, మ. 3:30, రా. 7:30)
- ★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (ఉ. 9:30)
- ★ బాడీ మైండ్ & సోల్ - సుఖజీవనం (ఉ. 10:00)
- ★ ఆరోగ్యమస్తు - (ఉ. 10:30, మ. 1:30, 3:00, రా. 9:00)
- ★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
- ★ హోమియో - (మ. 2:00, రా. 7:00)
- ★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (మ. 2:30, సా. 4:00, రా. 9:30).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: దొంగగారి దొంగ పెళ్ళాం (కృష్ణ, విజయశాంతి), 10-00: మార్నింగ్ షో: అమరజీవి(ఏన్నార్,జయప్రద), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: అమ్మో ! ఒకటో తారీఖు (శ్రీకాంత్, రాశి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: చట్టం (రాంకీ, విజయశాంతి), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: భక్తపోతన (నాగయ్య), 10-00: సెకండ్ షో: అల్లుడుగారూ జిందాబాద్ (శోభన్‌బాబు).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - చికెన్ మసాలా ఇడ్లీ శాండ్విచ్ & హార్స్ గ్రామ్ ఫ్రైడ్ రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – రాగి నువ్వుల కజ్జికాయలు & వాముకు నువ్వుల బజ్జీ, ఉ.9.30: పిండివంటలు, ప్రసాదాలు – నవరతన్ లడ్డు & గుమ్మడిపండు చలిమిడి, ఉ.10.00, రా.7:00: అతిథి – మీ ఇంటింటి నేస్తం, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – హోమ్ మేడ్ సెరిలాక్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – పీనట్ బట్టర్, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - గోధుమ ప్రసాదం & పూర్ణం బూరెలు, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - నువ్వుల పప్పు చెక్కలు, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – చంద్రకాంత గవ్వలు, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - బంగాళదుంప పర్వల్ కూరగాయల వేపుడు, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ఫ్రైడ్ గోబీ గార్లిక్, మ.1.00: వావ్ ఏమి రుచి (జర్మన్ క్యూసైన్) – కోకోనట్ కర్రీ ఫ్రైడ్ చికెన్ & స్టిర్ ఫ్రైడ్ వెజిటబుల్స్ ఇన్ కోకోనట్ మిల్క్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) మొక్కజొన్న పొట్లాలు, మ.1.45, రా.7.30: రోడ్ సైడ్ రుచులు, మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్ – చికెన్ స్ట్రిప్స్ (ఒవెన్ స్పెషల్), మ.2.30: చోటా షెఫ్ – శెనగపప్పు పాయసం, సా.5.15: స్నాక్స్ – గుమ్మడి బిల్లలు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ మహాలక్ష్మి ఆలయం, కొల్హాపూర్, మహారాష్ట్ర, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ(రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ మహంకాళి దేవాలయం, తూప్రాన్, మెదక్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 11-08-2017

ఎస్వీబీసీ (TTD) — **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (అభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - మహాలక్ష్మి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 లైవ్ అమ్మవారి అభిషేకం, **సాయంత్రం:** 00-00 లలితాసహస్రనామస్తోత్ర పారాయణం, 04-30 మహాలక్ష్మి వైభవం - ప్రవచనం - చక్రవర్తి రంగనాథ్, 05-00 లైవ్ ఎస్.డి. సేవ తిరుమల, 06-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుచూర్, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + లక్ష్మీ నృసింహ కల్యాణోత్సవం, 08-00 భక్తుల అనుభవాలు, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - పెద్దింట్లమ్మవారు - కొల్లేటికొండ, 09-30 శ్రీ దేవీ సప్తశతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం

భక్తి TV — **ఉదయం:** 06-00 శ్రీలక్ష్మీ అభిషేకం (లైవ్), 7-00 అర్చన, 7-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 శ్రావణ శుక్రవార వైభవం (లైవ్), 09-00 లక్ష్మీ కటాక్షం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 05-30 శ్రీ లలితాసహస్రం, 06-00 శ్రీపురం గోపూజ (లైవ్), **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 పరిహారం, 09-00 లక్ష్మీ కటాక్షం, 09-30 లక్ష్మీ వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు — **ఉదయం:** 07-30 అభిషేకం, 08-00 సినిమా: బ్రదర్స్, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: సౌఖ్యం.

స్టార్ మా — **ఉదయం:** 06-30 సిల్వర్‌స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 దిన ఫలం - రాశి ఫలాలు, 08-30 ఫన్ టైమ్, 09-00 సినిమా: చంద్రముఖి, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, 03-30 సినిమా: మనమంతా, **సాయంత్రం:** 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

జెమిని — **ఉదయం:** 06-00 టెలీషాపింగ్, 06-30 శ్రీ కరుణామయి దేవీ వైభవం, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: శ్వేతనాగు, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: దిల్, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: దృశ్యం.

HBO SIMPLY THE BEST. — ఉదయం: 06-00 న్యూ ఇయర్స్ ఈవ్, 08-18 లైట్స్ అవుట్, 09-42 ఫుల్ మెటల్ జాకెట్, 11-27 టీనేజ్ మూటెంట్ నింజా టర్టెల్స్, మధ్యాహ్నం: 01-22 స్టార్ ట్రెక్ ఇంటూ డార్క్‌నెస్, 03-46 స్టెప్ అప్, సాయంత్రం: 05-27 షావోలిన్ సాకర్, 07-08 విస్కీ టాంగో ఫాక్స్‌ట్రాట్, రాత్రి: 09-00 కుంగ్ ఫూ పాండా 2.

రైతేరాజు

ఈటీవీ అన్నదాతలో... రేపు ఉదయం 6.30 గం.లకు

1. పత్తిలో రసంపీల్చు పురుగులు - సమగ్ర నివారణ
2. పాలకూర సాగులో మెలకువలు
3. చెరకును ఆశించే తెగుళ్లు - యాజమాన్య పద్ధతులు

ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ జైకిసాన్‌లో... నేటి సాయంత్రం 6.30 గంటలకు

1. అనంత రైతులను దెబ్బతీసిన నాసిరకం మొక్కజొన్న విత్తనాలు
2. గుంటూరు జిల్లాలో సామూహిక ఎలుకల నిర్మూలన సదస్సుల ద్వారా అవగాహన

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

పచ్చిరొట్ట సాగుతో పచ్చని పంటలు

రైతులు తాము సాగు చేస్తున్న పైర్లలో విచక్షణ రహితంగా రసాయనిక ఎరువులు, క్రిమి సంహారక మందుల వినియోగంతో భూములు సారం కోల్పోతున్నాయి. పంట దిగుబడులు తగ్గి రైతు ఆర్థికంగా నష్టపోతున్నాడు. ఈ తరుణంలో భూసారం పెంచాలంటే రైతులు సేంద్రియ ఎరువుల సాగుపై దృష్టి పెట్టాలి. ప్రభుత్వం కూడా ఆ దిశగా ప్రయత్నాలు చేపట్టింది. రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలు, వానపాముల ఎరువు తయారీ యూనిట్లు తదితరాలు రైతులకు అందుబాటులో ఉంచింది.



కట్టె జనుము పైరు

★ తక్కువ ఖర్చుతో పచ్చిరొట్ట విత్తనాలు చల్లుకుని పచ్చని పైర్లు పెంచవచ్చు. ఖరీఫ్ సాగుకు ముందుగా పచ్చిరొట్ట పైర్ల సాగు చేపట్టి, ఆ తరువాత ముఖ్య పంటలు సాగు చేస్తే.. నాణ్యమైన దిగుబడులు రాబట్టుకోవడంతో పాటు రసాయనిక ఎరువుల వినియోగం తగ్గి రైతుకు పెట్టుబడి ఖర్చులు ఆదా అవుతాయి. భూసారం పెరిగి తద్వారా ఆరోగ్యకరమైన పంటలు పండి, ప్రజలకు ఆరోగ్యం చేకూరుతుంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయశాఖ పచ్చిరొట్ట సాగుపై రైతుల్లో అవగాహన కల్పించే చర్యలు చేపట్టింది. పచ్చిరొట్ట విత్తనాలైన జీలుగ 12 కిలోలు, కట్టె జనుము 16 కిలోలు ఒక ఎకరాకు వేయాలని వ్యవసాయాధికార్లు సూచిస్తున్నారు. అందులో భాగంగా వ్యవసాయశాఖ పచ్చిరొట్ట విత్తనాలను రాయితీపై రైతులకు అందించింది.

★ వెదజల్లే విధానంలో పచ్చిరొట్ట పైర్లు సాగు చేపట్టేందుకు అవకాశం లేదు. కేవలం దమ్ము చేసి నాట్లు వేసే పొలంలో మాత్రమే పచ్చిరొట్ట సాగు చేపట్టాలి. తొలకరి వర్షాల ప్రారంభంలో పొలాన్ని దున్ని పచ్చిరొట్ట విత్తనాలు చల్లాలి. ఊడ్పులకు ముందుగా ఏపుగా పెరిగిన పచ్చిరొట్ట మొక్కలను దమ్ముచేసి, వారం పాటు బాగా కుళ్లనిచ్చి ఆ తరువాత నాట్లు వేసుకుంటే పైర్లు ఆరోగ్యవంతంగా పెరుగుతాయి. పచ్చిరొట్ట సాగుచేసిన పొలాల్లో చీడపీడల తాకిడి తక్కువగా ఉండి, పైర్లు ఆరోగ్యవంతగా పెరిగి నాణ్యమైన అధిక దిగుబడులు వస్తాయని వ్యవసాయశాఖ సూచిస్తోంది.

'75 శాతం రాయితీపై జీలుగ, కట్టెజనుము విత్తనాలను రైతులకు అందించాం. చాలా మంది రైతులు ఆసక్తి కనబరిచి పచ్చిరొట్ట సాగు చేపట్టారు. పచ్చిరొట్ట పైర్లను పూత దశలో కలియదున్నితే భూసారం పెరుగుతుంది. పైర్లకు అవసరమైన సూక్ష్మపోషకాల లభ్యత పెరిగి, నాణ్యమైన దిగుబడులు రాబట్టుకోవచ్చు. సాధారణం కంటే పచ్చిరొట్ట సాగుచేసిన పైర్లలో పంట దిగుబడులు అధికంగా ఉంటాయ'ని వ్యవసాయాధికారి వి.శ్రీనివాసరావు చెప్పారు.

– న్యూస్‌టుడే, నరసన్నపేట గ్రామీణం

చెరకులో లద్దె పురుగుల నివారణ



లద్దె పురుగులు ఆశించడంతో ఎండుతున్న చెరకు పంట

చెరకు సాగులో లద్దె పురుగు వల్ల పంటకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. ఈ పురుగు నివారణకు ముందుగానే చర్యలు చేపడితే పంటను కాపాడుకోవచ్చని పశ్చిమగోదావరి జిల్లా టి.నరసాపురం మండల వ్యవసాయాధికారి డి.ముత్యాలరావు తెలిపారు.

చెరకు సాగులో తేమ వల్ల లద్దెపురుగు ఆశిస్తుంది. తేమ తక్కువైన సమయంలో మొక్క మొదలుకు వెళ్లి అక్కడ చెరకు వేర్లను తిని బతుకుతుంది. అక్కడే గుడ్లు పెట్టి సంతతిని పెంచటం వల్ల మొత్తం చెరకు పొలం ఎండిపోతుంది. ఈ పురుగు నివారణకు.. ముందుగా దుక్కిలో ఫోరేట్ గుళికలు 8 కిలోలు వేసి నీరు పెట్టాలి లేదా నాటిన నెలరోజుల్లోపు సాళ్ల మధ్య గుళికలు వేసి నీరు పెట్టడం వల్ల లద్దె పురుగు ఆశించదు. పైరు పెరిగాక లద్దె పురుగు బెడద ఉంటే చేలో బాగా నీరు నిల్వ ఉండేలా చేసి అందులో ఎకరాకు మూడు లీటర్ల ఇంజిన్‌లో వాడిన ఆయిల్(మడ్డి ఆయిల్)ను ఎకరాకు మూడు లీటర్లు చల్లటం వల్ల పురుగు చనిపోతుంది.

– న్యూస్‌టుడే, టి.నరసాపురం (ప.గో.జిల్లా)



అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ కోస్తున్న మంత్రి శిద్దా దంపతులు



మంత్రి పితాని, ఎమ్మెల్యే నరేంద్ర అభినందనలు



ఉపసభాపతి బుద్ధప్రసాద్ తదితరుల అభినందనలు

ఘనంగా మంత్రి శిద్దా షష్ట్యబ్ది వేడుకలు

● పలువురు ప్రముఖుల హాజరు

చీమకుర్తి, న్యూస్‌టుడే : రాష్ట్ర అటవీ పర్యావరణ సాంకేతిక శాఖ మంత్రి శిద్దా రాఘవరావు లక్ష్మీ పద్మావతి దంపతుల షష్ట్యబ్ది వేడుకలు చీమకుర్తిలోని హరిహర క్షేత్రంలో గురువారం ఘనంగా జరిగాయి. విశాఖ శారదా పీఠం, రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య మంత్రి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తనయుడు వీర వెంకట సుధీర్ కుమార్- శృతి, కుమార్తె సునీత- ఫణి కుమార్ దంపతులతో కలిసి హోమాలు, పూజలు చేశారు. మంగళ స్నానాలు, పుణ్య నది స్నానాల అనంతరం శిద్దా దంపతులకు బెల్లం, పటిక బెల్లం, కొబ్బరి బొండాలతో తులాభారం నిర్వహించారు. ఆ తర్వాత వేదపండితులు, పెద్దల ఆశీర్వచనాలు పొందారు. మహిళలకు దుస్తులు పంపిణీ చేశారు. అన్న సంతర్పణ చేశారు. వేడుకలకు హాజరైన ప్రముఖులకు మంత్రి దంపతులు హరిహర క్షేత్రం చిత్రాలను బహూకరించారు. చీమకుర్తి, ఒంగోలు, దర్శి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన శిద్దా అభిమానులు, తెలుగుదేశం నాయకులు, శ్రేణులతో హరిహర క్షేత్రం సందడిగా మారింది.

● పండుగలా...

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి పితాని సత్యనారాయణ, ఉప శాసన సభాపతి మండలి బుద్ధ ప్రసాదు, శాసన మండలి సభ్యులు కరణం బలరామకృష్ణ మూర్తి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, డి. నరేంద్ర, జంకె వెంకట రెడ్డి, కోన రఘుపతి, ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలు బి. ఎన్. విజయ్ కుమార్, కందుల నారాయణ రెడ్డి, అటవీశాఖ ముఖ్య కార్యదర్శి అనంతరాము, వివిధ శాఖల అధికారులు, తెలుగుదేశం నాయకులు, ఆర్యవైశ్య, గ్రానైట్ రంగ ప్రముఖులు వేడుకల్లో పాల్గొన్నారు. శిద్దా దంపతులను అభినందించారు.

ఉత్సాహంగా జన్మదిన వేడుకలు

చీమకుర్తి, న్యూస్‌టుడే : రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి శిద్దా రాఘవరావు జన్మదిన వేడుకలు చీమకుర్తిలో గురువారం ఉత్సాహంగా సాగాయి. అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కుమారుడు సుధీర్ కుమార్ శృతి దంపతులతో కలిసి మంత్రిదంపతులు కోశారు. మంత్రి దంపతులను గజమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వంద మంది దివ్యాంగులకు ఆర్టీసీ రాయితీ పాసులను అందజేశారు. మహిళలకు, పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. రాష్ట్ర అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి అనంతరాము, అటవీ శాఖ అధికారులు, గ్రానైట్ ఫెడరేషన్ అధ్యక్షుడు శిద్దా వెంకటేశ్వరరావు, డీఎస్పీ జి. శ్రీనివాసరావు, సీఐ, ఎం. మురళీకృష్ణ, పౌరసరఫరాల సంస్థ డైరక్టర్ మన్నం శ్రీధర్‌బాబు, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మన్నం ప్రసాదరావు, ఛైర్మన్ కౌత్రపు రాఘవరావు, వైస్ ఛైర్మన్ కందిమళ్ల గంగాధర రావు, నాయకులు కాట్రగడ్డ రమణయ్య, రావిపాటి రాంబాబు, రామినేని యోగయ్య, సూరంపల్లి హనుమంతరావు, గంగుల పార్వతి, మంచా శ్రీనివాస రావు, మండల శిద్దా ట్రస్టు సభ్యులు, గ్రానైట్ ప్రముఖులు మంత్రి శిద్దాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

పీజీ కేంద్రంలో స్పాట్ అడ్మిషన్లు

ఒంగోలు నగరం: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఒంగోలు పీజీ కేంద్రంలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రత్యేకాధికారిణి నిర్మలామణి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఏ ఎకనమిక్స్, హిస్టరీ, ఎంకామ్, ఎంఈడ్, సోషల్‌వర్క్, స్టాటిస్టిక్స్, మ్యాథమేటిక్స్ తదితర కోర్సుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రవేశాలకు ఈ నెల 18వ తేదీ వరకు గడువు ఉందన్నారు. వివరాలకు 08592-225842ను సంప్రదించాలన్నారు.


జన్మదిన షష్ఠ్యబ్ధిపూర్తి మహోత్సవ
శుభాకాంక్షలు
శ్రీమతి & శ్రీ
శిద్దా సుధీర్‌కుమార్ - లక్ష్మీశృతి గార్లు
యువప్రారిశ్రామిక వేత్త
సేవాతత్పరులు, అభివృద్ధి ప్రదాత
మా శ్రేయోభిలాషి, మా పెద్దాయన
శ్రీమతి & శ్రీ
శిద్దా రాఘవరావు - లక్ష్మీ పద్మావతి గార్లకు
మా హృదయపూర్వక జన్మదిన, షష్ఠ్యబ్ది పూర్తి
మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ...
శ్రీమతి & శ్రీ
శిద్దా రాఘవరావు - లక్ష్మీపద్మావతి గార్లు
రాష్ట్ర అటవీ, పర్యావరణ & శాస్త్ర సాంకేతిక శాఖామాత్యులు
బేతంశెట్టి ప్రవీణ్‌కృష్ణ
Vishali Exports
Manikantha Granites & Exports


షష్ఠ్యబ్ధిపూర్తి మహోత్సవ శుభాకాంక్షలు
నిష్కళంక ప్రజానాయకులు
నీతి నిజాయితీలకు మారుపేరు
మా శ్రేయోభిలాషి
శ్రీమతి & శ్రీ శిద్దా రాఘవరావు
లక్ష్మీపద్మావతి గార్లకు
షష్ఠ్యబ్ది పూర్తి మహోత్సవ
శుభాకాంక్షలు తెలియజేస్తూ...
మీ
శ్రీమతి & శ్రీ
శిద్దా రాఘవరావు - లక్ష్మీపద్మావతి గార్లు
రాష్ట్ర అటవీ, పర్యావరణ & శాస్త్ర సాంకేతిక శాఖామాత్యులు
బొమ్మినేని రామాంజనేయులు
S.N.పాడు నియోజకవర్గ
టి.డి.పినాయకులు, యెండ్లూరు


షష్ఠ్యబ్ధి పూర్తి మహోత్సవ శుభాకాంక్షలు
ఒకరికి ఒకరు తోడుగా, ఆలోచన అనుబంధాలతో మమేకంగా,
ఆదర్శ దాంపత్యానికి నిదర్శనం మీరు..
ప్రేమానురాగాలకు ప్రతిరూపం మీరు. ఆరుపదుల వయస్సులో
అలుపెరుగని ప్రజా సేవకులు... మా వియ్యంకులు
రాష్ట్ర పర్యావరణ, అటవీ మరియు శాస్త్రసాంకేతిక శాఖామాత్యులు
శ్రీ శిద్దా రాఘవరావు శ్రీమతి లక్ష్మీపద్మావతి
పుణ్య దంపతులకు షష్ట్యబ్ధి పూర్తి మహోత్సవ
శుభాకాంక్షలు తెలియజేస్తూ...
మీ ఇంట ఆనంద సిరులు నిత్యం
వెల్లి విరియాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ.....
మీ...
శ్రీమతి & శ్రీ
M.V.శ్రీనివాసమూర్తి (MGS) - S. నిరుపమ
డైరెక్టర్: కరూర్ వైశ్యా బ్యాంక్ - కరూర్, తమిళనాడు